ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -172 | పేజీలు - 8 | వెల - 03/- | సోమవారం 29 సెప్టెంబర్ 2025



# విజయ తిలకం


## ఆసియా కప్ మనదే.. - తిలక్ వర్మ అదరహో...



- ఆసియా కప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం
- 5 వికెట్ల తేడాతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా
- నాలుగు వికెట్లతో పాక్‌ను దెబ్బతీసిన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్
- అజేయ అర్ధశతకంతో జట్టును గెలిపించిన తిలక్ వర్మ
- కీలక సమయంలో రాణించిన శివమ్ దూబే
- దుబాయ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్

2లో.

ఆసియా కప్ 2025లో భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో టీమిండియా అద్భుత విజయం సాధించింది. బౌలింగ్‌లో కుల్దీప్ యాదవ్ మాయాజాలం చేయగా, బ్యాటింగ్‌లో యువ ఆటగాడు తిలక్ వర్మ అజేయ హాఫ్ సెంచరీతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. 147 పరుగుల ఛేజింగ్ లో టీమిండియా 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసింది.



# ట్రూడౌన్ ప్రకటించిన కూటమి సర్కారు

## ఏపీలో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు

గత ప్రభుత్వ హయాంలో పెంచిన ఛార్జీలను తిరిగివ్వనున్న విద్యుత్ శాఖ

నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు మినహాయింపు చేయనున్న సిబ్బంది



**అమరావతి సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వం మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ట్రూఅప్ పేరుతో వైసీపీ ప్రభుత్వ హయాంలో వసూలు చేసిన సుమారు 923.55 కోట్లను ప్రస్తుతం మినహాయించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఏపీఈఆర్‌సీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో.

# వైభవంగా గరుడ సేవ...

## రెండు లక్షల మంది హాజరు


మాడ వీధుల్లో పోటెత్తిన లక్షలాది భక్తజనం
ప్రత్యేకమైన లక్ష్మీహారం, మకరకంఠితో దర్శనమిచ్చిన మలయప్ప స్వామి
గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల గిరులు



2లో.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..

## - ముగ్గురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో తుపాకులు గర్జించాయి. చింద్‌ఖేడ్ అటవీ ప్రాంతంలో తూటాల వర్షం కురిసింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు సంభవించాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురుకాల్పులు కాంకేర్ ఎస్పీ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ జరిగింది. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# ఆరోగ్యం జాగ్రత్త ..!

## అస్వస్థతతో ఉన్న పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- వైరల్ జ్వరం, దీర్ఘకాలిక బ్రాంకైటిస్‌తో బాధపడుతున్నట్లు వివరించిన ఉప ముఖ్యమంత్రి
- మెగా డీఎస్సీపై సీఎంకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు
- ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కార్యక్రమంపై మధ్య చర్చ
- ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన్కో రోడ్ షోపైనా మంతనాలు
- ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పవన్‌కు సూచన



**హైదరాబాద్ సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. వైరల్ జ్వరంతో బాధపడుతున్న పవన్‌ను ఆయన హైదరాబాద్ లోని నివాసంలో ఆదివారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జ్వరం తీవ్రత తగ్గిందని, అయితే ఎడతెరిపి లేకుండా వస్తున్న దగ్గు ఇబ్బంది పెడుతోందని పవన్ ముఖ్యమంత్రికి వివరించారు. వైద్య పరీక్షల అనంతరం, దీర్ఘకాలిక బ్రాంకైటిస్ కారణంగానే దగ్గు, గొంతు నొప్పి వస్తున్నట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

మిగతా 2లో.



# ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

## - 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ పిలుపు


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్ ' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయంసమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని అన్నారు.దేశ స్వయంసమృద్ధి కోసం స్వదేశీ తయారీ

# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

## భారత్ ఫ్యూచర్ సిటీ మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనాలు, గ్రీన్‌ఫిల్డ్ రోడ్డు : శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి

- ఫ్యూచర్ సిటీని న్యూయార్క్‌కు దీటుగా తీర్చిదిద్దుతా
- భాగ్యనగరం నుంచి బందర్‌పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి
- చెన్నై, బెంగళూరు నగరాలకు బుల్లెట్ రైళ్లు
- సింగరేణి కార్పొరేషన్ కు పదెకరాలు కేటాయింపు
- 2026 డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి

రంగారెడ్డి **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
"రైతుల నుంచి అప్పనంగా భూములు లాక్కోం.. రైతులను ఒప్పించి, మెప్పించి ముందుకు వెళ్తాం. మీ తాతల ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. భూమి విలువ ఏంటో, రైతు బాధలు ఏంటో అర్థం చేసుకునే వాడిని నేను.



మిగతా 2లో.

# నల్లమల్ల పులి కాదు..పిల్లి

## : అచ్చంపేట 'జన గర్జన' సభలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

- ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే సీఎం ఇంట్లో దాక్కున్నారా?
- పదవి కాపాడుకోవడానికే కర్నాటక కుట్రలపై మౌనం
- కాంగ్రెస్, బీజేపీది జాయింట్ వెంచర్ ప్రభుత్వం
- స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొందపెట్టాలి

మహబూబ్‌నగర్ **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. రూ.70వేల కోట్లతో ఆల్మట్టి డ్యామ్ ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన 'బీఆర్‌ఎస్ జన గర్జన' సభలో కేటీఆర్ మాట్లాడారు.

మిగతా 2లో.



# విజయ తిలకం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** 147 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ (5), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుభ్‌మన్ గిల్ (12) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 20 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో తిలక్ వర్మ (69 నాటౌట్), సంజూ శాంసన్ (24)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. శాంసన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే (33)తో కలిసి తిలక్ వర్మ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే కేవలం 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో వేగంగా ఆడి మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు.

చివర్లో దూబే ఔటైనా, తిలక్ వర్మ సంయమనంతో ఆడి జట్టును గెలిపించాడు. పాక్ సీనియర్ పేసర్ హరీస్ రవూఫ్ విసిరిన చివరి ఓవర్లో టీమిండియా విజయానికి 10 పరుగులు అవసరం కాగా... తిలక్ వర్మ ఓ సిక్సర్ కొట్టడంతో మ్యాచ్ భారత్ వైపు మొగ్గింది. రింకూ సింగ్ విన్నింగ్ షాట్ గా ఫోర్ కొట్టడంతో భారత్ టోర్నీ విజేతగా అవతరించింది. అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్... పాకిస్థాన్‌ను కట్టడి చేసింది. పాక్ ఓపెనర్లు సాహిబ్జాదా ఫర్హాన్ (57), ఫఖర్ జమాన్ (46) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 4 ఓవర్లలో 30 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి పాక్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడుగా జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా రెండు వికెట్లు తీయడంతో పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శన, ఆ తర్వాత తిలక్ వర్మ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో టీమిండియా ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. భారత్ ఆసియా కప్ గెలవడం ఇది 9వ సారి కావడం విశేషం.కాగా, ఈసారి ఆసియా కప్ లో భారత్, పాకిస్థాన్ జట్లు మూడు సార్లు తలపడగా, అన్నింటా భారత జట్టే విజయం సాధించింది. ఆసియా కప్ చరిత్రలో భారత్-పాక్ జట్లు ఫైనల్ లో తలపడడం ఇదే మొదటిసారి కాగా, భారత్ తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.




# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

(మొదటి పేజి తరువాయి)

బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుం టాం' అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించుకోబో తున్నామని, ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే సమీక్షించబోతున్నామని తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వేదికగా ఎఫ్‌సీడీఏ భవనం సహా రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్లకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 'ఇక సచివాలయంలో కాకుండా 'ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చొంటా.. నెలకు మూడు సార్లు ఇక్కడే ఉంటా' అని సీఎం తెలిపారు. పెట్టుబ డిదారులనే కాదు.. మొత్తం ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని, ఏ అభివృద్ధి కార్యక్రమమై నా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతానని చెప్పారు.

తనతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి కూడా నెలకు నాలుగు సార్లు ఇక్కడికి వచ్చి తన కార్యకలాపాలను కొనసాగిస్తారన్నారు. సింగరే ణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటాయించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిం దిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయ దశమి మనకు విజయాలను చేకూరుస్తోందన్నారు. వాతావరణ శాఖ చెప్పినట్టు నాలుగైదు రోజుల నుంచి విపరీతమైన వర్షాల వల్ల ఎవరూ బయటికి వెళ్లలేదని, కానీ మంచి సంకల్పంతో చేపట్టిన 'నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్‌సిటీ' శంకుస్థాపన కోసం ఈ రోజు వర్షం సహకరించిందన్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డికి భూములున్నాయని ఆయన కోసమే నగరం కడుతున్నారంటూ చాలా మంది కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. భూములుంటే భూమి మీదే ఉంటుందని, రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదని, దానికి రికార్డులు ఉంటాయని, తన గురించో.. తన సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదని, తామంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నామని సీఎం ఉద్ఘాటించారు.

436 ఏండ్ల క్రితం కులీకుతుబ్ షాహీ హైదరాబాద్ నగరానికి పునాదులు వేసినప్పుడు చెరువులు, నదుల్లో ఏ విధంగా చేపల సమూహం ఉండేదో.. అదే విధంగా హైదరాబాద్ విరజిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, నిజాం నవాబ్ 226 ఏండ్ల క్రితం సికింద్రాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఆనాడు చంద్రబాబు, వైఎస్సార్ తమకెందుకు అనుకుని ఉంటే.. హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదన్నారు. ఆనాటి నాయకుల ఆలోచన వల్లనే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నామని తెలిపారు. న్యూయార్క్, జపాన్, సింగపూర్, దుబారు తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామన్నారు.

తమకు పదేండ్లు అవకాశం ఇస్తే.. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు. అలాగే, ఫ్యూచర్‌సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నామని అన్నారు. ఇటు ఫ్యూచర్‌సిటీ నుంచి అటు బెంగళూరు వరకు రోడ్డు సహా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నట్టు చెప్పారు.

'చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కరించుకుందాం. కూర్చొని మాట్లాడుకుందాం.. లిబరల్‌గా పరిష్కార మార్గం చూపిస్తా.. అందరికీ న్యాయం చేస్తా, కోర్టు బయట కూర్చొని నష్టాన్ని పూడ్చుకుందాం' అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు సూచించారు. కోర్టుకెళ్లి అడ్వకేట్లకు ఫీజులు చెల్లించి నష్టపోయే కంటే తానే స్వయంగా రైతులతో కూర్చొని చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జంగారెడ్డి, ఎమ్మెల్యేలు మాల్‌రెడ్డి రంగారెడ్డి, యాదయ్య, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, సిటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శశాంక్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గరుడ సేవ...

తిరుమల **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన ఆదివారం సాయంత్రం జరిగిన గరుడ వాహన సేవ అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా సాగింది. తన ప్రియ వాహనమైన గరుత్మంతునిపై తిరుమాడ వీధుల్లో విహరిస్తున్న శ్రీ మలయప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మార్మోగిపోయాయి. సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైన ఈ అపురూప ఘట్టాన్ని వీక్షించిన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు.బ్రహ్మోత్సవాలలో గరుడ సేవకు అత్యంత ప్రాముఖ్యత ఉండటంతో, దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకున్నారు. మాడ వీధుల్లోని గ్యాలరీలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. దాదాపు రెండు లక్షల మందికి పైగా భక్తులు గరుడ సేవను ప్రత్యక్షంగా వీక్షించినట్లు అంచనా. నందకం, రామ్‌బాగ్, లేపాక్షి కూడళ్లతో పాటు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు సైతం భక్తులతో నిండిపోయాయి. గరుత్మంతునిపై సర్వాలంకార భూషితుడై వస్తున్న తమ ఆరాధ్య దైవాన్ని చూసి భక్తులు ఆనంద భాష్పాలతో నీరాజనాలు పలికారు. గరుడ వాహనంపై ఊరేగుతున్న స్వామివారిపైకి కర్పూర హారతులను విసురుతూ తమ భక్తిని చాటుకున్నారు.

ఈ గరుడ సేవ రోజున మాత్రమే స్వామివారికి అలంకరించే అపురూపమైన ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏడాదికి ఒక్కసారి మాత్రమే మూలవిరాట్ నుంచి బయటకు తీసుకువచ్చే అత్యంత విలువైన లక్ష్మీహారం, మకరకంఠి వంటి ఆభరణాలను ఉత్సవమూర్తి అయిన మలయప్ప స్వామికి అలంకరించారు. ఈ దివ్యాభరణాల కాంతులతో శ్రీవారు మరింత శోభాయమానంగా దర్శనమిచ్చారు. అంతకుముందు ఉదయం, శ్రీవారు జగన్మోహిని అవతారంలో శృంగార రసాధి దేవతగా భక్తులను కటాక్షించారు. పక్కనే శ్రీకృష్ణుడు అభయహస్తంతో భక్తులకు అభయమిచ్చారు.

పురాణాల ప్రకారం, తన తల్లి వినతను దాస్యం నుంచి విడిపించేందుకు గరుత్మంతుడు దేవలోకం నుంచి అమృత భాండాన్ని తీసుకొచ్చాడు. మాతృమూర్తిపై




ఆయన చూపిన అచంచలమైన భక్తికి మెచ్చిన శ్రీమహావిష్ణువు, గరుత్మంతుడిని తన నిత్య వాహనంగా స్వీకరించారు. ఆ ఘట్టానికి ప్రతీకగా ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన భద్రత, వైద్య, ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు.

# ఆరోగ్యం జాగ్రత్త ..!

(మొదటి పేజి తరువాయి)

పవన్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సమావేశంలో కేవలం ఆరోగ్య విషయాలే కాకుండా, రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఒకేసారి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడంపై పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమం ద్వారా యువతలో గొప్ప మనోధైర్యాన్ని, స్ఫూర్తిని నింపారని అన్నారు.అనంతరం, అక్టోబర్ 4న విజయవాడలో నిర్వహించనున్న 'ఆటో డ్రైవర్ల సేవలో...' కార్యక్రమం గురించి చర్చించారు. 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఆటో డ్రైవర్లు నష్టపోకూడదనే ఉద్దేశంతో, వారికి రూ.15,000 ఆర్థిక భరోసా అందించే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చంద్రబాబు వివరించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం కచ్చితంగా అందరి మన్ననలు పొందుతుందని పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు.అదేవిధంగా, అక్టోబర్ 16న ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనను విజయవంతం చేయడంపై కూడా ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న రోడ్ షో ప్రణాళికల గురించి కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చింది.

# ట్రూడౌన్ ప్రకటించిన కూటమి సర్కారు

(మొదటి పేజి తరువాయి)

దీంతో నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు విద్యుత్ బిల్లుల భారం తగ్గనుంది.

గత ఐదేళ్లలో ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీల బాదుడే తెలిసిన వినియోగదారులకు కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ (ఛార్జీల తగ్గింపు) ను పరిచయం చేస్తోందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను డిస్కంలు రూ.2,758.76 కోట్లకు ట్రూఅప్ కోసం దాఖలు చేయగా ఏపీఈఆర్సీ మాత్రం రూ.1,863.64 కోట్లకే ఆమోదం తెలిపింది.డిస్కంలు వినియోగదారుల నుంచి రూ. 2,787 కోట్లు వసూలు చేశాయి. దీంతో ఆ మొత్తం నుంచి రూ. 1,863.64 కోట్లను మినహాయించి మిగిలిన రూ. 923.55 కోట్లను వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ఏపీఈఆర్సీ ఆదేశించింది. దీంతో ఈ మొత్తాన్ని ట్రూడౌన్ ఛార్జీల రూపంలో నవంబర్ నుంచి వచ్చే ఏడాది అనగా 2026 అక్టోబర్ వచ్చే విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు చేస్తారు. దీని వల్ల యూనిట్‌కు 13 పైసలు చొప్పున వినియోగదారులకు లబ్ధి చేకూరనుంది.

**ట్రూఅప్.. ట్రూడౌన్..**

ట్రూఅప్ అంటే ఛార్జీల పెంపు అయితే.. ట్రూడౌన్ అంటే ఛార్జీల తగ్గింపు. వినియోగదారుల నుంచి ట్రూఅప్ పేరుతో వసూలు చేసిన మొత్తం కన్నా తక్కువ ఖర్చు అయితే.. డిస్కంల దగ్గర నుంచి ఆ మిగిలిన మొత్తాన్ని వసూలు చేసి వినియోగదారులకు సర్దుబాటు చేయడాన్నే ట్రూడౌన్ అంటారు.

# ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ ఎపిసోడ్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఆలిండియా రేడియోలో మాట్లాడారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు.మహాత్మాగాంధీ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించారని ప్రధాని తెలిపారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏండ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని చెప్పారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని అన్నారు.

# బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

**సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్)::** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారంనాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారుఎన్నికల పరిశీలకులు బిహార్‌లోని నియోజకవర్గాలతోపాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్), ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో పని చేయనున్నారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల్లో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది.రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ ఈసీ పర్యవేక్షణ, క్రమశిక్షణ కింద వీరు పనిచేస్తారని వివరించింది.

# గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో గ్రూప్-2 తుది ఫలితాలు విడుదలయ్యాయి. తుది ఫలితాల జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మొత్తం 18 రకాల పోస్టులకు సంబంధించి.. ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపికైన వారి జాబితాను ప్రకటించింది టీజీపీఎస్సీ. ఒక వెకెన్సీని విత్ హెల్డ్‌లో పెట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

# నల్లమల్ల పులి కాదు..పిల్లి

(మొదటి పేజి తరువాయి)

ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యామ్ నిరుపయోగంగా మారతాయన్నారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో రాహుల్ గాంధీ, ఇక్కడ రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.సీఎం పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్నాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్ఎస్ హయాంలో 90శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ పక్కనపెట్టిందని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 70వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు రూ.1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేశామని, అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని ఆరోపించారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభిం చామని అన్నారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతుల్లోని బ్రహ్మాస్త్రమని తెలిపారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5వేలు ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్‌రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారని విమర్శించారు.తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్-బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడుల్లో నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరి, ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారి అవగాహనకు నిదర్శనమన్నారు. ఈ రెండు పార్టీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూ తెలంగాణ పరువును బజారుకీడుస్తున్నారని, హామీలపై నిలదీస్తే 'నన్ను కోసుకు తింటారా?' అని మాట్లాడటం దారుణమన్నారు. అచ్చంపేటలో ఎవరో పార్టీ వీడారని బాధపడాల్సిన అవసరం లేదని, ప్రజల అభిమానం ఉన్న నాయకుడిని కేసీఆర్ త్వరలోనే పంపిస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు సాహితీ దిగ్గజం గుఱ్ఱం జాషువా

## మాజి ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)**
తెలుగు సాహితీ దిగ్గజం శ్రీ గుఱ్ఱం జాషువ ని మాజి ఎమ్మెల్సీ, ఎఐసిసి మెంబర్ ఎం సుధాకర బాబు అభిప్రాయపడ్డారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుఱ్రం జాషువా 130 వ జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎం సుధాకర బాబు మాట్లాడుతూ వీరయ్య, లింగమ్మ దంపతులకు గుఱ్ఱం జాషువ 1895 సెప్టెంబర్ 28వ తేదీన గుంటూరు జిల్లా చాట్రగడ్డపాడు గ్రామంలో జన్మించారని, జాషువా తండ్రి పాస్టర్ గా పనిచేశాడని కుల వివక్ష కారణంగా తోటి విద్యార్థులతో అవమానాలు ఎదుర్కొన్నాడని, ఉపాధ్యాయుడిగా పని చేశాడని, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ప్రచారకుడిగా పని చేశాడని, రేడియో కేంద్రంలో ప్రొడ్యూసర్ గా పని చేశారని, 1964లో శాసనమండలిలో సభ్యత్వం పొందాడని జాషువా గారు 36 గ్రంథాలు, ఎన్నో కవితా ఖండాలు రాశారని, కేంద్ర సాహితీ అకాడమీ పురస్కారం, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ పురస్కారాలు లభించాయని ఆయన తెలుగు భాషకు చేసిన సేవలు అమోఘమని జాషువా 1971 జూలై 24వ తేదీన మరణించారని ఆయన మరణం కవితా లోకానికి తీరని లోటని అభిప్రాయపడ్డారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు గుఱ్ఱం జాషువా చిత్రపటమునకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు శివకుమార్, కేశవరెడ్డి, ఐఎన్టీయూసీ మద్దిలేటి, నాగన్న మొదలగు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలు

## సర్దార్ భగత్ సింగ్ ఉద్యమాన్ని విద్యార్థులు యువత ఆదర్శంగా తీసుకోవాలి -ఎస్ మునెప్ప, పి రామకృష్ణరెడ్డి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)**
భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు యువకులు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి లు పిలుపునిచ్చారు
ఆదివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్–ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించే కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో అతిథిలుగా పాల్గొన్న మునెప్ప,రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల చెర నుండి మాతృభూమి విముక్తి కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగును నేటి విద్యార్థి యువకులకు ఆదర్శంగా సమాజంలో జరుగుతున్న దోపిడీ వ్యవస్థ పై మతఛాందస్తవాదంపై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు, సర్దార్ భగత్ సింగ్ బ్రిటిష్ పాలకులు భారతదేశ ప్రజల పైన సాగిస్తున్న హింస కాండకు వ్యతిరేకంగా పోరాడమే కాకుండా భారత దేశంలో అసమానతలు లేని సమాజం కావాలని కలలు కలల కనడమే కాకుండా వాటిని సహకారం చేయడం కోసం భారత దేశంలో బ్రిటీష్ పాలకుల దోపిడీ అంతం కావడం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహావీరుడు సర్దార్ భగత్ సింగ్ అని వారు కొనియాడారు స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని బిజెపి వారు ఇప్పుడు దేశాన్ని పాలిస్తూ దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పుతో సమాజంలో ధనిక పేదవారి మధ్య అగాధం సృష్టిస్తున్నారని వారు మండిపడ్డారు దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానిలకు అప్పజెప్పున్నారని వీటికి వ్యతిరేకంగా విద్యార్థులు యువకులు భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో ఉద్యమించాలని అప్పుడే ఆయనకు నిజమైన నివ్వాళి వారు తెలిపారు

# శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయాన్ని పునర్నిర్మిస్తాం

## స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన -ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు





**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయాన్ని రూ. 4.50కోట్లతో పునర్నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మితో కలసిహాజరైన కాశీ విశ్వేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ నూతన ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరిని ఎంపిక చేశారు. మొత్తం 10 మంది సభ్యులతో కమిటీని ఎంపిక చేశారు. కాశీ విశ్వేశ్వర కోదండ రామస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులుగా దొండ్లగు రాజు, బోయ వెంకటరమణమ్మ, దేవరకొండ రత్నమ్మ, వనితా బాయ్, సోంపల్లి చరణ్ తేజ్, ఆదిశేషయ్య, రాధా, అనంత కుమారి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కిషోర్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం తర్వాత ఛైర్మన్ తో పాటు నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో ఆలయ కమిటీని ఘనంగా ఎంపిక చేసినట్టు తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుని అడిగిన వెంటనే రూ. 4.50కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో 20శాతం దాతల సహకారం అవసరం ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు 14వ సారి తిరుమలలో పట్టువస్త్రాలు సమర్పించారని.. ఇది ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి జిల్లా కేంద్రం, ముఖ్య పట్టణాల్లో టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయలు నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాల దూపదీప నైవేద్యాలకు అందించే మొత్తాన్ని పెంచుతున్నట్టు తెలియజేశారు. రాష్ట్రంలో చర్చిలు, మసీదులకు కూడా పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ ఛైర్మెన్ జె ఎల్ మురళీధర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, దాడి మల్లికార్జున మహిళా నాయకురాలు వడ్డే భవాని, చరిత కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో హెూమం, ప్రత్యేక పూజలు

## చిలుక వాహనంపై ఊరేగిన స్వామివారు



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 07,వ రోజు నిర్వహించిన హెూమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పట్టణ పురవీధుల గుండా చిలుక వాహనంపై ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్

## ఉత్కంఠభరిత ఫైనల్స్‌తో ముగిసిన ఫ్రెండ్స్ షటిల్ పోటీలు

## యువత క్రీడలలో రాణిస్తే దేశం గర్వపడుతుంది -మంత్రి సత్యకుమార్ యాదవ్




**శ్రీ సత్యసాయి (క్రీడలు), సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా బీజేపీ కార్యదర్శి డోలా రాజారెడ్డి ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్‌ను మూడు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం తుది పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపడం వల్ల వారు శారీరకంగా దృఢంగా ఉండటమే కాకుండా మానసికంగా ఉల్లాసభరితంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని పేర్కొన్నారు. క్రీడలు ఒకరి భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడతాయని, క్రీడాకారులను ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ వస్తువులను వినియోగించాలనే సంకల్పాన్ని అందరితో చేయించారు. తుది పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగి క్రీడాకారుల ప్రతిభకు ప్రేక్షకులు ఆకట్టుకున్నారు. ప్రథమ బహుమతి డాక్టర్ మదనమోహన్, ఆదినారాయణ. ద్వితీయ బహుమతి విజయ్, గుణ. తృతీయ బహుమతి పురుషోత్తం, చైతు. నాలుగవ బహుమతి డోలా రాజారెడ్డి, నరేంద్ర లువిజేతలుగా నిలిచారు. అనంతరం వారికి మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ప్రోత్సాహక నగదు బహుమతులు, మెమెంటోలు అందజేశారు. క్రీడాకారుల ప్రతిభను అభినందించిన మంత్రి, క్రీడలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందించడానికి తాను కట్టుబడి ఉన్నానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను అభినందిస్తూ, క్రీడలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.

# నోరు ఉన్నవాడిదే ఊరు

**కాకినాడ జిల్లా ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్):**
టు వీలర్ కన్సల్టెన్సీ నోరు ఉన్న వాళ్ళదే ఊరు అన్నట్లుగా వాహనాల కొనుగోలు పై , ఘోరాతి ఘోరంగా వాహనం యొక్క పనితీరుతో పనిలేదు వాహనం ప్రభుత్వం నియమించే ఆంసలతో పని లేకుండా మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన జీవన మనుగడ కోసం కొత్త వాహనాన్ని కొనుగోలు చేయలేక సెకండ్ హ్యాండ్ టు వీలర్ కొంచెం కొంచెం కూడా పెట్టుకున్న రొక్కం తో కన్సల్టెన్సీలో కొనుగోలు చేయడానికి వెళ్ళిన కష్టమర్లపై రౌడీయిజం చేసే దందా లాగా ప్రవర్తిస్తున్న కన్సల్టెన్సీ వ్యాపారవేత్తలు ఇంత జరుగుతున్న చూసి చూడనట్లు సంబంధిత అధికారులు ఏమీ చేయలేక రోధిస్తున్న బాధితులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీని పైన దృష్టి పెట్టాలని ప్రతి ఒక్కరు విన్నపములు

# శ్రమదానం చేసిన యువకులు




**మల్లాపూర్ సెప్టెంబరు 28 ( రిపబ్లిక్ న్యూస్)** ఈ రోజు బైపాస్ రోడ్డు వద్ద తరుచుగా రోడ్డు ఆక్సిడెంట్ లు జరుగుతున్నాయని శ్రమదానం చేసి చెట్ల కొమ్మలు తొలగించి సైన్ బోర్డు పెట్టిన రేగుంట గ్రామ యువకులు. విషయం తెలుసుకుని యువకులని సన్మానించి, స్వీట్లు తినిపించి, అభినందించిన మాజీ సర్పంచ్ రంగు రామాగౌడ్. ఈ కార్యక్రమంలో కుందేల్ల రాజేష్, మూడంపల్లి శ్రీనివాస్, నిమ్మల జలందర్, మూడంపల్లి మహేష్, కాటిపల్లి నారాయణ, గడ్డమీది నవీన్, బైర రాకేష్, బైర నందం,అషిష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మత్స్యకార జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ బెస్త






**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 28,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం,ఆంధ్రప్రదేశ్ మత్స్యకార జేఏసీ సభ్యుల నియామకంలో భాగంగా ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మల్లికార్జున్ బేస్త నియామకం అయ్యారు మల్లికార్జున్ కి పదవీ బాధ్యత పత్రాలు రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య, జేఏసీ జనరల్ సెక్రెటరీ పీక్కి కోదండరావు నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ 14 మత్స్యకార ఉప కులాలకు సంబంధించిన సమస్యలపై రోడ్‌మ్యాప్ ద్వార పరస్కారానికి క కృషితో నడిపిస్తారు

# కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

## -వైసీపీ ఇన్చార్జి బుట్టా రేణుక




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 28, (రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం, వైసీపీ ఇంచార్జ్ బుట్టా రేణుక నేతృత్వంలో అన్యాయానికి గురైన కార్యకర్తల కోసం ఒక డిజిటల్ బుక్ యాప్ ను ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా కార్యకర్తలు తమ ఫిర్యాదులను వెబ్ లింక్ లేదా 040-49171718 ఫోన్ నంబర్ ద్వారా రెండు విధాలుగా నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, కేఆర్ మురహరి రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మాండల, వార్డు స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# నీట మునిగిన పత్తి పొలాలు



**మంత్రాలయం, సెప్టెంబర్, 28,( రిపబ్లిక్ న్యూస్):**
మండలంలో కురిసిన భారీ వర్షానికి శనివారం, ఆదివారం వరద నీటితో ప్రవహించింది. వంకనీరు పంట పొలాలలో దూరి ఆపార నష్టం కలిగించిందని కల్లు దేవకుంట గ్రామ రైతులు హరిజన తిక్కయ్య, బోయ జక్కల శంకరయ్య, లు తెలిపారు. పొలంలో పత్తి, పంటలు వేశారు. అయితే నీరు పంట పొలాలు పూర్తిగా చేరడంతో పంటలు కుళ్ళిపోయి దిగుబడి రాక అప్పు చేశారని రైతన్నలు వాపోయారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా వర్షం రోజు కూర్చుందని తేమ ఎక్కువై పత్తి పంట రాలిపోతుందని మళ్లీ వంక నీరు ఉధృతంగా పొలంలో చేరడంతో దిక్కు తోచకుండా పోయిందని రైతులు ఆందోళన చెందారు. పంటల దిగుబడి కోసం వేలాది రూపాయలు అప్పులు చేసి ఖర్చు చేశాను అని వర్షం నీటితో పాటు వరద నీరు చేరడం వల్ల ఏమి చేయాలో తోచకుండా పోయిందని రైతులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

# చెట్ల ద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

**ప్రజలు అమ్మ పేరుతో మొక్కలు నాటాలి**

**పర్యావరణ పరిరక్షణకు సంకేతం**

**- చెట్లను తల్లిలా కాపాడుకుందాం**

**ఒక్క చెట్టు %-% లక్షల ఆక్సిజన్**

**- వాటి మనుగడకు కృషి చేద్దాం**

**మంత్రి సత్య కుమార్ యాదవ్**



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నమో వనం %-% ఏక్ పెడ్ మాకే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) ఉద్యమంలో భాగంగా ఆదివారం అనంతపురంలోని చిరంజీవి రెడ్డి కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక వృక్షాన్ని నాటి దాన్ని సంరక్షించడం ద్వారా సమాజానికి మేలుచేయవచ్చని పేర్కొన్నారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు హరిత వాతావరణాన్ని అందించడమే కాకుండా, తల్లి స్మరణను సజీవంగా నిలుపుతాయని అభిప్రాయపడ్డారు. భారతీయ జనతా పార్టీ కేవలం రాజకీయ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారానికే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని విశ్వసించే పార్టీ అని మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల పెంపకం ఎంత ముఖ్యమో అనేక సందర్భాల్లో ప్రస్తావించారని, అందుకే దేశంలోని 140 కోట్ల భారతీయులు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారని ఆయన గుర్తుచేశారు. సెప్టెంబర్ 17న మోడీ జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు పదిహేను రోజులపాటు దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, చెట్ల పెంపకాలు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు. చెట్లు పర్యావరణ సమతుల్యానికి, జీవవైవిధ్య రక్షణకు ఎంతటి ప్రాముఖ్యత కలిగివున్నాయో మనందరికీ తెలిసిందే అని అన్నారు. ఒక చెట్టు తన జీవితకాలంలో లక్షల లీటర్ల ఆక్సిజన్‌ను వాతావరణానికి అందించడమే కాకుండా, కార్బన్‌ను పీల్చుకొని ప్రజలను అనారోగ్య సమస్యల నుండి కాపాడుతుందని మంత్రి వివరించారు. చెట్టు ఒక తల్లిలా చివరి వరకు మనల్ని కాపాడుతూ వస్తుందని, పండ్ల చెట్లు పండ్లను అందించడమే కాక నీడనూ ఇస్తాయని, అనేక పక్షులకు నిలయంగా నిలుస్తాయని ఆయన గుర్తుచేశారు. కాబట్టి చెట్లను పవిత్రంగా భావించి వాటిని నాటడం, సంరక్షించడం ద్వారా వాతావరణ సమతుల్యాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజేష్, చిరంజీవి రెడ్డి, కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.**








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# నేడు నగరపాలక ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)** కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం సోమవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడికి రాలేని వారు స్థానిక సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శికి సైతం ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అన్ని సచివాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్‌ను అర్జీదారులు సంప్రదించే వెసులుబాటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరుకానున్నారని కమిషనర్ పేర్కొన్నారు. కాలనీలలోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.

ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా **https://Meekosam.ap.gov.in** వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# కర్నూలు నగర సుందరికరణ పనులు వేగవంతం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)** కర్నూలు నగర ప్రధాన రహదారుల వెంట సుందరికరణ పనులు వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన బుధవారపేట, కలెక్టరేట్, గాయత్రి ఎస్టేట్ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేస్తూ, నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళికాధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.


# కొత్తూరు సుబ్బారాయునికి 10 గ్రాములు ఒక తులం బంగారు నాగపడిగె విరాళం.

**ఆలయ ఈవో యం.రామకృష్ణ.**



**పాణ్యం.ప్రతినిధి సెప్టెంబర్ 28,ప్రజా రిపబ్లిక్ న్యూస్.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 10 గ్రాములు ఒక తులం బంగారు నాగ పడిగెను ఆదివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామకృష్ణ తెలిపారు. నంద్యాల మండలం, కానాల గ్రామానికి చెందిన భాష్యం సుబ్బనరసయ్య గౌడ్, మల్లమ్మ వార్ల కుమారుడు, కోడలు బి. నాగ మనోహర్, సరిత కుటుంబ సభ్యులు వారికి శ్రీ స్వామివారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 10 గ్రాములు ఒక తులం ఒక లక్ష 11 వేలు విలువగల బంగారు నాగ పడిగెను అధికార సిబ్బందికి అందజేశారు. అనంతరం వారికి ఆలయ మర్యాదలతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రసాదము అందజేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఓబిసి సాధన సమితి



**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 28, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం నాడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తులజాపూర్ స్వప్న కర్నూలు కు విచ్చేసిన సందర్భం లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీర శైవ లింగాయత్ లింగ బలిజ ఓబీసీ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఆమెను ఘనంగా సత్కరించటం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీర శైవ సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎందుకు శానుకూలంగా ఉంది అని, వీర శైవులకు ఓబీసీ రిజర్వేషన్ లు , బసవభవన్ ఏర్పాటు , రుద్రభూమి తదితర అభివృద్ధి కార్యక్రమం లు చెప్పడతామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ సాధన సమితి ప్రధాన కార్యదర్శి చామకురా వీరప్ప , సురేష్ బాబు, బుధవారపేట సగరం నాగరాజు, గౌలి సమాజం బాల భాస్కర్ గారు, ఉద్యోగం సంఘం సురేష్ ,శివ, లింగయ్య, విజయ్ , మంజునాథ్ సోమేశ్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పల్లె సింధూర ప్రసంగం అద్భుతం


**చిన్న వయసులో తొలి మహిళా ప్రజాప్రతినిధిగా మార్క్ -ఔరా..అనే రీతిలో అసెంబ్లీలో పల్లె సింధూర అద్భుత గళం**

**ప్రజల మనిషి పల్లె సింధూరమ్మ అని కితాబు - ప్రజల నుంచి నీరాజనాలు .. ప్రముఖుల నుంచి ప్రశంసలు**

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీ టీడీపీ నుంచి కూటమి పార్టీల అభ్యర్థిగా బరిలో నిలిచి అఖండ మెజారిటీతో గెలుపొందారు. ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి శ్రీధర్ రెడ్డి పై తొలి మహిళా ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డి చిన్న వయస్సులో విజయం సాధించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పుట్టపర్తి నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. చిన్న వయసులో మహిళా ఎమ్మెల్యేగా తొలి శాసన సభ సమావేశాల్లో అనేక ప్రజా సమస్యలు ,ఇతర ప్రధాన అంశాలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,యువ నేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు తో పాటు పలువురు సీనియర్ రాజకీయ ప్రజాప్రతినిధులు మేధావులు దృష్టిలో నిలిచిపోయి ప్రశంసలు అందుకున్నారు. ఎంతో సూటిగా ,స్పష్టంగా సంబంధించిన సమస్యను ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపడం ఆమె గొప్ప లక్షణం. స్థానిక సమస్యల పరిష్కారానికి అసలు రాజీపడని ప్రజా ప్రతినిధిగా పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజల మనిషిగా పేరుతెచ్చుకున్నారు.

**సత్య సాయి బాబా ఉత్సవాలకు మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు ఇవ్వండి**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి ,బాబా ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంత్రుల కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కోరారు.



**జిల్లా గ్రంధాలయాల్లో డిజిటలైజేషన్ చేయాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావన**

రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. అలాగే గ్రంధాలయాల్లో ఉన్న ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మేజర్ పంచాయతీల్లో మినీ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ప్రస్తావించారు.

సత్యసాయి జిల్లా లో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ను ప్రత్యేకంగా కోరారు. ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని పుట్టపర్తి మండలం కప్పలబండ,

అమడగూరు మండలంలో మెగా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో పరిశ్రమలు ఏర్పాటుపై ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఎస్కే యూనివర్సిటీలో గతంలో జరిగిన 21 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు, రాజకీయ పార్టీల జోక్యంతో అడ్డగోలు పదోన్నతులపై ప్రభుత్వం విచారణ జరపాలని పల్లె సింధూర అసెంబ్లీ లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలాగే రాష్ట్రంలో తగ్గుతున్న డిగ్రీ అడ్మిషన్లు పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఉద్యోగుల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**ఆల్ మేవా సంఘం డిమాండ్.**



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ) సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై . ఫక్రుద్దీన్ అధ్యక్షతన అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశంనిర్వహించి పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు షేక్షావలి మాట్లాడుతూ గత 16 నెలలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు,కార్మికులు పెన్షనర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న అన్నీ బకాయిలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత 27 నెలలుగా ఇంత వరకు12వ పి ఆర్ సి ఏర్పాటు కావడం లేదని మధ్యంతర భృతి 30 శాతం మంజూరు చేయాలని పెండింగ్ లో ఉన్న 4 డి ఎ లను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వై ఫక్రుద్దీన్ మాట్లాడుతూ అర్హులైన మైనార్టీ ఉద్యోగులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పదోన్నతులు కల్పించాలని, మైనార్టీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి జిల్లా కేంద్రంలో మైనార్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేయాలని,ఉర్దూ భాషాభివృద్ధికిప్ర భుత్వం చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రధానమంత్రి 15 సూత్రాల పథకం అమలు చేయాలని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కొరకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**మైనార్టీ విద్యార్థుల వసతి ..చర్యలు తీసుకోవాలని డిమాండ్**

అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి ఫారుక్ మహమ్మద్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతున్నదని, కారుణ్య నియామకాలను కూడా వీలైనంత త్వరగా ఆయా శాఖలో భర్తీ చేయాలని సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిత్యవసర ధరలు అధికమవుతున్న సమయంలో పెండింగ్ లో ఉన్న డి ఏ సమస్యను ప్రభుత్వం వెంటనేపరిష్కరించాలని కోరారు. దీర్ఘకాలంగా ఉన్న కార్మికులుఉద్యోగులుఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పెన్షనర్ల కుటుంబాలకు తగిన విధంగా ఆర్థిక బకాయిలను మంజూరు చేసి ఆదుకోవాలని, పి అర్ సి డి ఎ బకాయిలు వేల కోట్ల రూపాయలు ఉద్యోగికి అందని ద్రాక్షగా మిగిలాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆల్ మేవా జిల్లా అధ్యక్షులు షేక్షా వలి కార్యదర్శి ఫరూఖ్, నాయకులు ఫక్రుద్దీన్, అన్వర్, రసూల్ అష్రఫ్ అలీ, దౌలా, రఫీ మహబూబ్ బాషా, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో పడి వ్యక్తి మృతి

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామంలో సమీపంలో ప్రవహిస్తున్న ఉప్పాగు కాలువలో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఈర్నపాడు గ్రామానికి చెందిన చాకలి గోకారి (45) ఉప్పాగు కాలువలో బట్టలు ఉతకడానికి వెళ్లి నీరు అధికంగా ఉండడంతో ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కాగా గత నాలుగు రోజుల క్రితం చాకిరేవులో బట్టలు ఉతికేందుకు డ్రమ్ముల్లో నాన బెట్టడం జరిగిందని కుటుంబీకులు వివరించారు. అయితే అదే రోజు భారీ వర్షం కురవడం వల్ల ఉప్పాగు కాలువ ఉప్పొంగి ప్రవహించించింది. ఈ క్రమంలో డ్రమ్ముల్లో నానబెట్టిన బట్టలు కొట్టుకుపోతాయని ఉద్దేశంతో వాటిని పక్కకు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులోనే కొట్టుకుపోయినట్లు చెప్పారు. అయితే ఈ విషయం తెలియని కుటుంబీకులు ఆయన ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. బంధువుల ఇళ్ల దగ్గర ఆయన ఆచూకీ కోసం ఆరా తీశారు.అయినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. చివరకు ఉప్పాగు కాలువలో నీటి ఉధృతి తగ్గడం వల్ల ఆయన ఆదివారం శవమై కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేయించారు. అనంతరం ఆయన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ అక్బర్ తెలిపారు.



ఉప్పాగు కాలువలో గోకారి మృత దేహం

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888


# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### హిందూ ధర్మ పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధే లక్ష్యం MLA బొండా ఉమా



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్28 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ సత్యనారాయణపురంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం లో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 10 మంది పాలక సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, సభ్యు లను శాలువాతో సత్కరించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "హిందూ ధర్మ పరిరక్షణతో పాటు దేవాలయాల అభివృద్ధికి తెలుగు దేశం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఈ దేవస్థానం అభివృద్ధికి నూతన కమిటీ అన్ని విధాలుగా కృషి చేయాలి," అని సూచించారు. ప్రమాణ స్వీకరించిన నూతన పాలకవర్గంలో సభ్యులు ఉన్నారు:చైర్మన్: పెర్ల వెంకటమురళీధర్ పాలక సభ్యులు: వేపాడ వెంకట రమణ, వీరుబోటి అరుణ్ కుమార్ శర్మ, జీడిగుంట వెంకట సత్య రామలక్ష్మి, కనుపతి శేషమ్మ, పరుసు నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, సొంటి ఈశ్వరి గౌడ్, చిలువేరు భాగ్యలక్ష్మి, పొట్లూరి కృష్ణప్రసాద్ బొండా ఉమా మాట్లాడుతూ, "ఈ దేవస్థానం చరిత్ర, ఆధ్యాత్మి కత పరంగా ఎంతో ప్రాముఖ్య మైంది. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు,ఆలయ అభివృద్ధికి, సంస్కృతిని భవిష్య త్ తరాలకు అందించేందుకు నూతన పాలకవర్గం అంకితభా వంతో పనిచేయాలని ఆశిస్తు న్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివ రావు, డివిజన్ ఇంచార్జ్ గార్లపాటి విజయకుమార్, బడేటి ధర్మారావు, నాలం కోటేశ్వరరావు, పేర్ల రవి తదితరులు పాల్గొన్నారు. వందలాది భక్తులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 28, (రిపబ్లిక్ న్యూస్)** :ఎమ్మిగనూరులోని స్థానిక తేరు బజార్ నందు పద్మశాలి కళ్యాణ మండపంలో మార్కండేయ యూత్ వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో దాదాపు 160 మందికి వారిలో పిల్లలు, పెద్దలకు డాక్టర్ నాగ వంశీకృష్ణ ఉచిత కంటి వైద్య పరీక్షలతో పాటు వారికి కావాల్సిన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఉచిత కంటి పరీక్ష చేయించుకున్న వారందరూ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన వారికి అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ మరియు పద్మశాలి సంఘం ప్రెసిడెంట్లు కార్యవర్గ సభ్యులు తదితరులు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ సుశీలాంబ దేవి లలిత త్రిపురసుందరి అలంకారంలో దర్శనం



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 28, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని శ్రీసుశీలంభా మహేశ్వర దేవాలయంలో దసరా నవరాత్రుల ఏడవ రోజున, శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో శ్రీ సుశీలాంబ దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7 గంటలకు ఫల, పంచామృత అభిషేకం మరియు కాయగూరలతో అమ్మవారిని అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం టిడిపి కార్యకర్త రవి ప్రాణాపాయం నుండి బయటపడి కుటుంబ సభ్యులకు ఊరట



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28 :** కుప్పం పట్టణం కొత్తపేట కుమ్మర వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రవి గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రులలో చికిత్స పొందినప్పటికీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఈ విషయాన్ని వారు 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన అయన జననాయకుడు పోర్టల్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. తదుపరి చర్యగా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో రవికి మెరుగైన వైద్యం అందేలా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సూచనలు జారీ చేశారు. ఆయన లేఖను రవి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు స్విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్లతో అర్థరాత్రి సంప్రదించి రవి ఆరోగ్యం పట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యులు రవిని పరీక్షించి, ఆయన తలలో గడ్డ ఉన్నట్టు గుర్తించి అత్యవసర శస్త్రచికిత్స చేపట్టారు. ఆపరేషన్ అనంతరం గుర్తు పట్టలేని స్థితిలో ఉన్న రవి, ఇప్పుడు మెల్లమెల్లగా కోలుకుంటూ కుటుంబ సభ్యులను గుర్తించి పలకరించడంతో అందరికీ ఆనందం కలిగింది. రవికి మెరుగైన వైద్యం అందించడంలో సహకరించినందుకు ముఖ్యమంత్రికి, యువ నాయకుడు నారా లోకేష్ కు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులుకు, వైద్యులు సురేష్ బాబుకు, సమాచారాన్ని వెంటనే అందజేసి చర్యలు తీసుకున్న క్లస్టర్ ఇంచార్జి కన్నన్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో రవికి తోడ్పడటానికి ముందుకొచ్చిన రుయా ఆసుపత్రి నర్సు సౌందల ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చారు. ఆసుపత్రిలో తన విధులు ముగించుకున్న తర్వాత మిగిలిన సమయాన్ని రవితో గడుపుతూ, ఆయన కోలుకోవడంలో విశేష సహకారం అందించారు. స్థానిక టిడిపి నాయకులు ఆమె సేవాభావాన్ని అభినందించారు. కుటుంబ సభ్యులు ఇప్పుడు రవి కోలుకుంటున్నారని తెలియజేస్తూ, సహకరించిన టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 28 :** కుప్పంనియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీ జి ఆర్ ఎస్) నిర్వహించబడనున్నది. ఈ వేదికను సోమవారం సెప్టెంబర్ 29వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కుప్పం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాజెక్టు డైరెక్టర్ కడ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ప్రజలు తమ అర్జీలు, ఫిర్యాదులు, సమస్యలను ఈ వేదికలో నేరుగా తెలియజేయవచ్చని, సంబంధిత శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను విని తగిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. అర్జీదారులు తమ సమస్యలు పరిష్కారమవడానికి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. అదేవిధంగా ఈ అవకాశాన్ని కుప్పం పట్టణం, కుప్పం మండలం, గుడుపల్లి మండలం, శాంతిపురం మండలం, రామకుప్పం మండలాలకు చెందిన ప్రజలు తప్పక వినియోగించుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలకు త్వరితగతిన పరిష్కార మార్గాలు లభిస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## జక్కుల వెంకటరత్నం స్మరణకు మొండితోక జగన్మోహనరావు పూలమాలలతో నివాళి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్28 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామ పంచాయితీ కొత్త కంచల గ్రామంలో జక్కుల సుధాకర్ తండ్రి జక్కుల వెంకటరత్నం స్మరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకు లతో కలిసి పాల్గొనివెంకటరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.


## ఐతవరం గ్రామంలో ఎల్లమ్మ కొలుపు పూజ కార్యక్రమంలో పాల్గొన్న మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్28 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలంలోని ఐతవరం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి నివాసంలో జరిగిన ఎల్లమ్మ తల్లి కొలుపు పూజ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దుకురి సాయిబాబు జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు.


## విశాలాక్షి దేవి అలంకారంలో అమ్మవారు.






**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ శ్రీ కసేట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ్ మండపం దేవస్థానంలో దర్శ శరన్నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజు అమ్మవారు విశాలాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కళ్యాణ మండపం అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శృంఖలా దేవి అలంకారంలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు లగిశెట్టి నవీన్, బొగ్గరపు వంశీకృష్ణ, మలిపెద్ది శ్రీకాంత్, కొప్పర్ల శీను, అడ్డగాల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల్లో షష్టి శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో అమ్మవారు.



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం సంజీవ్ నగర్ కోదండ రామాలయం లో భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు షష్టి అలంకారం శ్రీ కాత్యాయని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సముద్రాల సూరయ్య , ప్రధాన కార్యదర్శి వంకధర మధుసూదన్ రావు, కోశాధికారి మాగం గురు ప్రసాద్, కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు.

# బిడ్డలు లేని తల్లిదండ్రులకు ఉచిత వైద్య శిబిరం

### కుప్పంలోని శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్‌లో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో చెన్నై సంతానోత్పత్తి సెంటర్ ద్వారా

కుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28
. ఈ సందర్భంగా %ూూూాాాాజ% ఉపాధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎస్. మునిరత్నం , మరియు %జూఎ౧% హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కలిసి కొత్తగా ఏర్పాటు చేసిన %జఖీజ% సెంటర్ లో పాల్గొనడం జరిగింది. సమాజంలో బిడ్డలు లేని తల్లిదండ్రులు ఎదుర్కొనే ఇబ్బందులు ప్రతి ఒక్కరికీ తెలిసినవేనని నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు వారు "ఎంతమంది బిడ్డలు ఉంటే, అంతమందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాను" అని చెప్పిన విషయం గుర్తుచేశారు. ఇందులో భాగంగా, ఐవీఎఫ్ చికిత్స చేయించుకునే తల్లిదండ్రులకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా సహకారం అందించనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్రఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం తెలిపారు. ఈ




కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ ఎక్స్ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ ప్రశాంత్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సకుప్పంలోని శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్‌లో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో చెన్నై %ఖీవతీఅశ్రీఱఎ% సెంటర్ ద్వారా బిడ్డలు లేని తల్లిదండ్రులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా %ూూూాాాాజ% ఉపాధ్యక్షులు కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎస్. మునిరత్నం , మరియు %జూఎ౧% హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కలిసి కొత్తగా ఏర్పాటు చేసిన %జఖీజ% సెంటర్ లో పాల్గొనడం జరిగింది. సమాజంలో బిడ్డలు లేని తల్లిదండ్రులు ఎదుర్కొనే ఇబ్బందులు ప్రతి ఒక్కరికీ తెలిసినవేనని నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు వారు "ఎంతమంది బిడ్డలు ఉంటే, అంతమందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాను" అని చెప్పిన విషయం గుర్తుచేశారు. ఇందులో భాగంగా, ఐవీఎఫ్ చికిత్స చేయించుకునే తల్లిదండ్రులకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా సహకారం అందించనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్రఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ ఎక్స్ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ ప్రశాంత్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.భ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవి కోకిల గుర్రం జాషువా జయంతి వేడుకలు

### మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన నివాళి -నగర వీధుల్లో పల్లకీ ఊరేగింపు

### దళిత చైతన్య కవికి ఘనంగా జయంతి శుభాకాంక్షలు - మంత్రి సత్యకుమార్










**అనంతపురం (సాహిత్యం), సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** తెలుగు దళిత సాహిత్య పితామహుడు, విప్లవాత్మక కవి కవి కోకిల గుఱ్ఱం జాషువా గారి 130వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఘన నివాళి అర్పించారు. మంత్రి మొదట అనంతపురం ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న గుఱ్ఱం జాషువా విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జిల్లా ప్రజాపరిషత్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సప్తగిరి సర్కిల్ వరకు గుఱ్ఱం జాషువా చిత్రపటాన్ని పల్లకిలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ నుండి అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్ వరకు ఈ మహోత్సవాన్ని వైభవంగా కొనసాగించారు. అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ కవి కోకిల గుఱ్ఱం జాషువా గారు తెలుగు ముద్దుబిడ్డ. ఆయన కవిత్వం ఎంత విస్తారమో, ఎంత వైవిధ్యభరితమో చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఆయన క్రీస్తు, వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాపూజీ మహాత్మాగాంధీ గురించి రాశారు. అంతే కాకుండా ముంతాజ్ మహల్ , స్వయంవరం , కొత్త లోకం గురించి రాశారు. ప్రతీ అంశాన్ని ప్రత్యేకంగా తనదైన శైలిలో మలిచి తెలుగు సాహిత్యానికి ఒక కొత్త ఒరవడి దిశను చూపించారు. ఒకరోజంతా గుఱ్ఱం జాషువా గారి కావ్యాల మీద, ఆయన ఆలోచనల మీద కార్యక్రమాలు నిర్వహించినా ఆయన సాహిత్య మహత్తుకు న్యాయం చేసినట్టే. ఆయన కవిత్వం అన్యాయం, అసమానతలను సూటిగా ఎదుర్కొని సమానత్వానికి, మానవత్వానికి వేదిక అయింది. ఇలాంటి మహానుభావుడు తెలుగు సాహిత్యంలో పుట్టడమే మన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ సండిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కమనంపల్లి చిరంజీవి రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక సంఘాలు, సాహితీ వేత్తలు, నాయకులు కార్యకర్తలు బహుళ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చెర్ల కొండాపూర్లో కోటి 86లక్షలతో డాంబర్ రోడ్ నిర్మాణంకు
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చర్ల కొండాపూర్ లో కోటి 86 లక్షలతో దాంబర్ రోడ్డు కు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు
ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు మేళతాళాలతో ఎదురుకా రావాడమ్ విశేషం
ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఏమైనా చెర్ల కొండాపూర్ గ్రామ ప్రజలు నన్ను గెలిపించి నందుకు మీరుణాన్ని తీర్చుకున్నాను ఆరోజు మీరు గెలిపించడం వల్ల మీరు రుణాన్ని ఈ విధంగా తీర్చుకుంటానని నేను అనుకోలేదని ఈ రోడ్డు ద్వారా మీరుణము తీర్చుకున్నట్టు అయిందని ఆయన అన్నారు చర్ల కొండాపూర్ గ్రామానికి ఇంకా నేను బాకీ ఉన్నానాని అలాగే గ్రామస్తుల కోరిక పై బతుకమ్మ ఘాట్ కట్టాలని ఆడపడుచులు అడగాగా దాన్ని కూడా వచ్చే బతుకమ్మ లోపు తప్పనిసరిగా వారి కోరిక నెరవేస్తానాని ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దేవుని రవి మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం షికారి విశ్వనాథం రోడ్డు చేయించాడని అప్పుడు నేను జగిత్యాల చదువుకుని కొండాపురం వచ్చేవాడిని మా తల్లి దేవుని నర్సమ్మ సర్పంచ్ గా ఉండే శికరివిశ్వనాదాము వల్ల రోడ్ నిర్మించారని అలాంటిది ఇప్పుడు ఏకంగా డ%శీ%బర్ రోడ్డు ఎమ్మెల్యే అలా అలా సంజయ్ కుమార్ ఒక కోటి 86 లక్షలు మంజూరు ఇచ్చి శంకుస్థాపన చేయించడం



మా గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని రవి అన్నాడు మాకు రోడ్డు సౌకర్యం లేక మేము చాలా బాధపడ్డామని ఆ రోడ్డు నుండి నడువా లేకపోతున్నామని అదికాక చెర్లకొండాపూర్ పల్లెలో నాగులమ్మ దేవాలయాముకు 200 మీటర్ల సిమెంట్ రోడ్డు చేయించాలని దేవుని రవి అడగగా దానికి సంజయ్ కుమార్ ఒప్పుకోవాలని గ్రామస్తులు తరఫున ఆయన వినిపించారు ఇదిలా ఉండగా రాయికల్ గ్రామంలో చెర్లకొండపూర్ గ్రామంలో సిమెంట్ రోడ్లు అన్ని వాడల్లో కాలేదని దేశవేని రాజు ఇంటి నుండి పడాల రాజు ఇంటి వరకు సిమెంట్ రోడ్డు అలాగే మురికికి కాలువలు నిర్మించాలని బెల్లల లచ్చక్క ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా దాని గురించి ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రాయికల్ మున్సిపాల్ మాజీ చైర్మన్ మొర హన్మాండ్లు మాట్లాడుతూ “”చేర్ల కొండాపూర్ గ్రామము ఈశాన్యంలో చెరువు ఉండటం వల్ల ధనిక గ్రామమని అలాగే అంతర్గామా గ్రామానికి చెరువు ఈశాన్యంలో ఉండగా అక్కడ రాజకీయ నాయకులు “”ఎక్కువగా ఉన్నారాని ఈ సందర్భంగా ఆయన చమత్కరించారు అధికారులు మండల ప్రజా పరిషత్ అధికారి బింగి చిరంజీవి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిలాంద్ రాయికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్ రాయికల్ తాసిల్ ఆఫీస్ నుండి గిరిధవార్లు దాసరి పద్మయ్య బద్ది దేవదాస్ హాజరయ్యారు
ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు సింగిల్ విండో అధ్యక్షులు ఏన్నుమల్లారెడ్డి బెజ్జంకి మోహన్ రామజిపేట మీనుగు అంజయ్య కొత్తపేట్ రాయికల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగిన్ పల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షులు గన్నే రాజిరెడ్డి బోర్నాపెల్లి శ్రీనివాస్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు పడిగేలా రవీందర్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచులు ఆర్మూర్ లక్ష్మీనారాయణ అల్లకొండ సుదర్శన్ ఆకుల లక్ష్మీనారాయణ మాజీ ఉపసర్పంచ్ ఏషాలా సాయిరెడ్డి మహిళా మండలిఅధ్యక్షురాలు మామి%శీ%డ్ల భాగ్యలక్ష్మి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మహిళలు హాజరయ్యారు

# దేశభక్తి, హిందూ సంఘటన తోనే దేశ రక్షణ సాధ్యం...

### దేశంలో దైవ భక్తికి కొరత లేదు దేశభక్తి అవసరం... -సమాజ సర్వాంగీణ వికాసమే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం...

### శత జయంతి ఉత్సవాలు, పథసంచలనం లో ఆర్.ఎస్.ఎస్ వక్తల ఉద్ఘాటన...

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ నగర శాఖ, మహితాపూర్, భూపతిపూర్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. విశేషంగా మహితాపూర్ 145 మంది గణవేషధారి స్వయం సేవకులతో గ్రామ వీదుల్లో పథసంచలనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయికల్ లో ప్రాంత సహవ్యవస్థా ప్రముఖ్ ఘంటా తిర్మల్ జీ, మహితాపూర్ లో జిల్లా కార్యవాహ్ గొల్కొండ నాగరాజు, భూపతిపూర్ లో గుంటుకుల రమేష్ లు మాట్లాడుతూ దేశభక్తి హిందూ సంఘటన తోనే దేశ రక్షణ సాధ్యం అవుతుందని, దేశంలో ప్రస్తుతం దైవ భక్తికి కొరత లేదని, దేశాన్ని కాపాడుకోవాలంటే దేశభక్తి అవసరమని అన్నారు. హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. నేడు దేశంలో జరుగుచున్న లవ్ జిహాద్ లోనుండి మన ఆడపడుచులను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని, అనాదిగా వస్తున్న మన కట్టు బొట్టు ఆచారా వ్యవహారాలను మన కుటుంబంలో ఆచరిస్తూ ఆచరింప



జేయాలని అన్నారు. సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు “పంచ పరివర్తన’ కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. రాయికల్ లో 351 మంది, మహితాపూర్ లో 315 మందిలో విశేషంగా మహిళలు 120 మంది, భూపతి పూర్ లో 75 మంది స్వయం సేవకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల ఏర్పాట్లను పరిశీలించిన తాజా మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మినారాయణ

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో బతుకమ్మ నిమజ్జనం మహోత్సవ ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ సందర్భంగా 03,వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఆదివారం బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండగలకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ గురించి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకువెళ్లి, బతుకమ్మ దసరా పండగల కార్యక్రమాలలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండగ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం మరింత గొప్పగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ,



ముఖ్యంగా బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల వద్ద మహిళలకు చిన్నారులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా నిమజ్జన ఏర్పాటు చేయవలసిందిగా, దసరా కార్యక్రమాలు కూడా పగడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద గల వాగు వద్ద గల నిమజ్జన ప్రాంతం, కోరుట్ల పట్టణంలోని శ్రీ సీతారామాలయం వద్ద గల బతుకమ్మ నిమజ్జన ప్రాంతం, మాదాపూర్ కాలనీలో బతుకమ్మ ప్రాంతం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, గుంతలు గుంతలుగా ఉన్న రోడ్లలో మొరం నింపాలని, డిజె సౌండ్ సిస్టం అన్ని రకాల ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలందరూ కూడా బతుకమ్మ పండగ నిమజ్జన మహోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా తీరక్క పూలతో నిమజ్జన మహోత్సవం నిర్వహించుకోవాలని, వారందరికీ కూడా బతుకమ్మ నిమజ్జన మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ నిమజ్జన మహోత్సవ ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాయికల్ నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో బోనాల సందడి









**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మార్కండేయ నగర్ నవదుర్గసేవ సమితి ఆధ్వర్యంలో బోనాలాఉత్సవాలు ఘనంగా జరిగింది సంప్రదాయ మంగళ వాయిద్యాలతో డప్పుల మొతతో రాయికాల్ అంగడి బజారు ఇటిక్యాల ఎక్స్ రోడ్ గుండా హన్మాండ్ల దగ్గర నుండీ పట్టణం నాలువీధుల గుండా పెద్ద ఎత్తున జనాల మధ్య చిట్టచివరి బోనాల పండుగలో బాగున్నాయి అని ప్రజలు అంటున్నారు మండలంలో అన్ని గ్రామాల వారు ప్రతి ఒక్కరు మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఆశీర్వాదం తీసుకున్నారు ఈ నవదుర్గ సేవాసమితి వారు చేసిన విన్యాసాలు అంతా అయితది పట్టణంలో పోతురాజుల విన్యాసం మహిషాసురుని కాళికామాత అవతారలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి ఇది రాయికాల్ పట్టణంలో ఇలా జరగడం ఇదే మొదటి సారి అని ప్రజలు అనుకుంటున్నారు ఇందులో సభ్యులు కలిసికట్టుగా కృషి వల్ల సాధ్యమైందని నవదుర్గ సేవా సమితి సభ్యులు అంటున్నారు

## అల్లిపూర్ నుండి శ్రీరామ్ నగర్ డంబర్ రోడ్డు కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 28, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో అల్లీపూర్ నుండి ఎల్లమ్మ గుడి మీదుగా శ్రీరాంనగర్ వరకు 1కోటి 56లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి బింగి చిరంజీవి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిలన్డ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ గిరిధవార్లు దాసరి పద్మయ్య బుద్ధి దేవదాస్ మండలములోని ప్రజా ప్రతినిధులు రాయికల్ సింగల్ విండో అధ్యక్షులు నేను మల్లారెడ్డి మాజీ అధ్యక్షులు అడిగే రవీందర్ రెడ్డి కోల శ్రీనివాస్ బెజ్జంకి మోహన్ రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తిరుపతి గౌడ్ వెంట మండల,గ్రామ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### ఆదివాసి తోటి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా కురుసెంగా వేణు
## ఆదివాసి తోటి జాతి హక్కుల పరిరక్షణకై

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఆచార సాంస్కృతిక సాంప్రదాయాల సంరక్షణకై ఆదివాసి తోటి జాతి మైదాన ప్రాంతపు రాజ్యాంగపరహక్కులను సాధించే దిశగా ఆదివాసి తోటి జాతి 18 జిల్లాల జాతి బిడ్డలు మమేకమై ఉద్యమాల ఖిల్లా వరంగల్ జిల్లా వేదికగా రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో రాయికల్ గ్రామానికి చెందిన ఆదివాసి తోటి జాతి నాయకులు కురుసంగా వేణు గారికి ఉద్యమానికి తగ్గ గుర్తింపు లభించి యావత్ తోటి జాతి మొత్తం మమేకమై ఏకగ్రీవంగా కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేయడం పట్ల జాతి పై తనకున్న అవగాహన మరియు జాతి బిడ్డల అందరి ఆశీర్వాదం తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆదివాసి తోటి జాతి హక్కులను పరిరక్షిస్తానని మరియు సాధిస్తానని కురుసంగా వేణు గారు అన్నారు తన ఎంపిక కృషి చేసిన 18 జిల్లాల ప్రతినిధులకు మరియు రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం కమల మనోహర్ గారికి రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు



## అంగరంగ వైభవంగా త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన

### భారీగా తరలివచ్చిన మహిళలు





**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)** అంగరంగ వైభవంగా త్రిశక్తి మాత ఆలయంలో నిర్వహించిన లక్ష గాజుల అర్చన కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని ఝాన్సీరోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి మాత ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించగా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని లక్ష గాజులార్చనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గా దేవి శరన్నవరాత్రులు మహిళలకు పవిత్రమైన రోజు ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం చేసి లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. త్రిశక్తి ఆలయంలో సోమవారం సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం ఉంటాయని, మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా చండీ హవనం, అన్నదాన%శీ%, రాత్రి లక్ష పుష్పార్చన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్ర కుంకుమార్చన

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల పట్టణంలోని భారతీయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ రామేశ్వరాలయం, కాల్వగడ్డలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం సహస్ర కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం, మామిడాల మహదేవ్, సిరిపురం ప్రతీప్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్ శర్మ, సలహాదారులు ఎంబేరి రవికుమార్, ఏడేల్లీ ఈశ్వర్, సంకు మనోహర్, ఏంబేరి ఆకాష్, ఎంబేరి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించుకున్న బుట్టా రేణుక దంపతులు





**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 28, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని శరన్నవ రాత్రోత్సవాల్లో సందర్భంగా సుంకులమ్మ దేవాలయం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం,తెరు బజార్ లో వెలిసిన దుర్గామాత,సోగునూర్ రోడ్ లో జమ్ములమ్మ దేవి ఆలయం, రివర్స్ కాలనీ మైదానంలో వెలిసిన దుర్గామాతను, ఆదోని బైపాస్ రోడ్ లో సుంకల పరమేశ్వరి దేవాలయంలో వెలిసిన అమ్మవార్లను దర్శించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగశప్ప, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, పాల శ్రీనివాసరెడ్డి, నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కె సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్, పట్టణ కమిటీ నాయకులు కోరిశెట్టి విశ్వనాథ్, పట్టణ యువజన విభాగమధ్యక్షలు బోయ రాజు,మాజీ కౌన్సిలర్ మధుబాబు, చేనేత మల్లికార్జున, పట్టణ బీసీ సెల్ విభాగం నాయకులు వడ్డే వీరేష్, ఐటీ విభాగం అధ్యక్షులు సోమేశ్,పట్టణ కమిటీ నాయకులు జేరుబండి రఘువీర్, కర్రే రాముడు, మాచాని రఘునాథ్, 29వ వార్డు ఇన్చార్జ్ రా 29వ వార్డు ఇన్చార్జ్ పామయ్య, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# నర్సాపూర్ పట్టణంలో హిందు వాహిని ఆధ్వర్యంలో దుర్గా భవాని దర్శించుకోవడం జరిగింది



**సెప్టెంబర్ 28( పబ్లిక్ న్యూస్) మెదక్**
పట్టణం లో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మ వారిని దర్శించుకున్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ గారు, మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండం శంకర్ గారు,జిల్లా కార్యవర్గ బాలరాజు గారు,జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ గారు, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య గారు, నర్సాపూర్ పట్టణ ప్రజల కార్యదర్శి సంఘసాని రాజు గారు రామ్ రెడ్డి గారు బిజెపి నాయకులు ఉన్నారు...

# ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

## పంట నష్టపరిహారం అందజేయాలి -సిపిఎం నాయకులు డిమాండ్



**తాండూరు సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను, ఇండ్లు కోల్పోయిన వారిని గుర్తించి నష్ట పరిహారాన్ని ప్రభుత్వం వెంటనే అందించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తాండూర్ పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి ప్రజలు అనేక ఇబ్బందులు గురయ్యారని అన్నారు. గ్రామాల్లో పట్టణాలలో ప్రజలు వర్షం బారిన వరద నీటికి ఇండ్లు, పంట పొలాలు నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపరిహారాన్ని రైతులకు అందజేయాలని, అలాగే ఇండ్లు కోల్పోయిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఎకరానికి 25వేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారానికి అందించాలని పేర్కొన్నారు. వెంటనే ప్రణాళికను సిద్ధం చేసి పరిహారాన్ని అందించాలని లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ, జైపాల్, సతీష్, మల్లేష్, వెంకటప్ప తదితరులు ఉన్నారు.

# దసరా ఉత్సవాలలో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్




**పామిడి సెప్టెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణం నందు ఆర్యవైశ్య సంఘం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవీ నవరాత్రి దసరా ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఈ సందర్భంగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ దేవి నవరాత్రులు ఆరవ రోజు సందర్భంగా అమ్మవారి దర్శన రూపాన్ని దర్శించుకోవడం చాలా సంతోషకరమని ఎంతో భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రులు జరుపుకుంటున్న వారందరికీ ముందస్తుగా దసరా శుభాకాంక్షలు అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

## -వైసీపీ ఇన్చార్జి బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్ ):** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలోని గంజిహళ్లి, యనగండ్ల, ఐరన్ బండ గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటి మునిగిన పంట పొలాలను సందర్శించి నష్టపోయిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీటిలో మునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, గోనెగండ్ల మండలంలోని గంజిహళ్లి గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను, యనగండ్ల, ఐరన్ బండ, గ్రామాలలో గాజులుదిన్నె ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వచ్చి చుట్టుపక్క గ్రామాలలో పంట పొలాల్లో కి నీరు వచ్చి మునిగిన పంటలను అధికారులు వచ్చి నష్టాన్ని అంచనా వేసి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, ఉల్లి పంటకు సరైన మద్దతు ధర లేక రైతులు ఇబ్బంది పడుతుంటే, ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు పంట నష్టపోయి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు నష్టపరహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల అధ్యక్షులు వేముగోడు కృష్ణారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు అల్వాల ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,జిల్లా యువజన విభాగం కార్యదర్శి ఇమ్రాన్, గోనెగండ్ల మండలం యువజన విభాగం అధ్యక్షులు జహంగీర్ భాష, నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు నజీర్ అహ్మద్, ఎమ్మిగనూరు మండలం యువజన విభాగం అధ్యక్షులు బసిరెడ్డి,గంజిహళ్లి సర్పంచ్ రాముడు, పుట్టపాశం గంగాధర్,గంజహళ్లి బందే నవాజ్, గంజిహళ్లి నాయకులు మల్లేష్ గంజయ్య, వెంకటేష్, బడేసాబ్,తిక్కయ్య,కోదండ, యనగండ్ల ఐరన్ బండ నాయకులు సర్పంచ్ నరసన్న, పాండురంగడు, రాజశేఖర్ రెడ్డి,వీరారెడ్డి, ఈశ్వర్ రెడ్డి,రాముడు,నాగరాజు, పెద్ద రంగస్వామి, గజేందర్ రెడ్డి, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విశిష్ట వ్యక్తులకు సన్మానం







**తాండూరు సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
సమాజంలో విశిష్ట వ్యక్తులను గుర్తించి, వారందరినీ ఒకే వేదిక పైకి తీసుకుని దేశ అభివృద్ధి ప్రగతి పథంలో బాకస్వామ్యం చేయాలని సంకల్పమే బిజెపి లక్ష్యమని రాష్ట్ర, జిల్లా బిజెపి నేతలు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు దేశ ప్రధానమంత్రి మోడీ జన్మదిన ఉత్సవాలలో భాగంగా పార్టీ చేపట్టిన సేవా పక్షం కార్యక్రమం వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో విశిష్ట వ్యక్తుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర గుప్తా హాజరయ్యారు. ఈ మేరకు తాండూరు నియోజకవర్గం లో వివిధ రంగంలో ఉత్తమ సేవలందిన వారిని బిజెపి పార్టీ గుర్తించి, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ క్రమంలో నియోజకవర్గంలో సుమారు 50 మంది విశిష్ట వ్యక్తులకు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నేతలు మాట్లాడుతూ....
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ, పథకాలు ప్రపంచ దేశాలకు సైతం విస్తరించాయని అన్నారు. సమాజంలో విశిష్ట సేవలు చేస్తున్న వ్యక్తులనందరిని ఏకధాటి పైకి తీసుకుని వచ్చి దేశ అభివృద్ధి లో విశిష్ట వ్యక్తులు భాగస్వామం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి. మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి. సీనియర్ బిజెపి నాయకులు మనోహర్ , పెద్దింటి నవీన్ కుమార్, బాలి శివ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శిపటేల్ విజయ్ కుమార్. గాజుల శాంతు కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్ , సాయిరెడ్డి నరేందర్ రెడ్డి. కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్ , మరియు బొప్పి శ్రీహరి , సాహు శ్రీలత దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు లాలయ్య , ప్రకాష్ చిదిరి ,కృష్ణ ,కోట్ల నరేందర్ఓబీసీ మోర్చా , మైనారిటీ మోర్చాజహీర్ అబ్బాస్ , ఘనపూర్ వెంకటయ్య సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు

# 42% రిజర్వేషన్లు బోగస్

**ఆ జీవో కోర్టులో నిల్వదు**
**స్థానిక సంస్థల ఎన్నికల పై కాంగ్రెస్ డ్రామా**
**కాంగ్రెస్ బోగస్ హామీల పై**
**బాకీ కార్డులతో ప్రచారం చేస్తాం**
**బీసీలకు న్యాయం జరిగేది ప్రాంతీయ పార్టీలతోనే**
**రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్**





**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ ప్రజలను బీసీలకు 42 % రిజర్వేషన్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసాలు చేస్తుందని, రిజర్వేషన్ అంతా బోగస్ అని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీసభ్యులు శుభప్రద్ పటేల్ నిప్పులు చెరిగారు. ఆదివారం తాండూరు పట్టణంలోని నూలి శు భ ప్రద్ ట్రస్టు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఒక హామీ కూడా నెరవేర్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రజలను 42% రిజర్వేషన్ అని మోసం చేస్తున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ పేరిట ప్రయత్నాలు చేయడం, వద్దని కోర్టు కు వెళ్లడం సాక్షాలు ఉన్నాయని అన్నారు. గత 22 నెలల నుంచి ప్రభుత్వం ఏ ఒక్క ఎన్నికల నిర్వహించకుండా బిసి రిజర్వేషన్ సాకుతో కాలం గడిపిస్తుందని అన్నారు. తమిళనాడు రాష్ట్ర తరహాలో బీసీల రిజర్వేషన్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కానీ అవి అమలు కావడం లేవని అన్నారు. చట్టాలు కానీ జీవోలను ఎలా ఇస్తారని కోర్టు కూడా 42 %బీసీ రిజర్వేషన్ పై కోర్టు ప్రభుత్వం పై మండిపడిందని అన్నారు. బీసీల మనోభావాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కించపరుస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీల కళ నీరుగారుతోందని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి కానప్పుడు ఆయన అనుచరుడు మదవ రెడ్డి బీసీల రిజర్వేషన్ అని ఆ తర్వాతే ఆయన ద్వారానే జీవోల పై కోర్టుకు వెళ్లడం ఇందుకు సాక్ష్యమని , మాధవ రెడ్డి ఫోటోలను మీడియా ముందు ప్రవేశపెట్టాడు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇచ్చిన 42 హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదాని కొనియాడిన రాహుల్ గాంధీ ఏ ఒక్కనాడు కూడా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై ప్రస్తావించలేదని అన్నారు. బీసీల రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీని ద్వారా అర్థం అవుతుందని అన్నారు. ఢిల్లీలో
ఎమ్మెల్యేలు ధర్నా చేస్తే సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున్ కార్గే ప్రియాంక గాంధీ ఎవరు కూడా రాక మద్దతు తెలిపారు లేదని అన్నారు.బీసీలకు న్యాయం చేసేది ప్రాంతీయ పార్టీలే అని అది బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ స్థానిక సంస్థ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల పై కాంగ్రెస్ బాకీ హామీల కార్డుల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసి కాంగ్రెస్ మోసాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు భాను, నరేష్ గౌడ్ శ్రీధర్ మనోహర్ తదితరున్నారు

# శ్రీ వన దేవతగా ఉమాదేవి అమ్మవారు



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్):-** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఓంకార క్షేత్రానికి తరలివచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు ఆదివారం ఉమాదేవి అమ్మవారు శ్రీ వన దేవత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు చక్రపాణి అమ్మవారిని శ్రీ వన దేవతగా అలంకరణ చేశారు. అనంతరం రుద్రాభిషేకం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కొప్పరపు వేణు గోపాల్ ఆయన సతీమణి రాగలత, కావడి రామకృష్ణ ఆయన సతీమణి రామ కృష్ణవేణి పూజల్లో పాల్గొని స్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు వసతి సదుపాయాలు కల్పించారు. భక్తుల పూజల అనంతరం కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి చేరుకొని అక్కడ స్వామి, అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు



**మహానంది, సెప్టెంబర్29,( రిపబ్లిక్ న్యూస్):**
మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి బిఎస్.భానుమతి పూజలు నిర్వహించారు.ఆదివారం సాయంత్రం మహానంది కి వచ్చిన వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అటవీ సంరక్షణకు ప్రజలు సహకారం అందించాలి

## - రేంజర్ నాసిర్ ఝా




**బండి ఆత్మకూరు,సెప్టెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్):-**
నల్లమల్ల అటవీ ప్రాంతం సమీప గ్రామాల ప్రజలు అటవీ సంరక్షణ కోసం సహకారం అందించాలని బండి ఆత్మకూరు నాసిర్ ఝా కోరారు. ఆదివారం ఆయన తమ సిబ్బందితో కలిసి మండలంలోని ఎరుకలి కాలనీ గ్రామంలో అటవీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా దసరా పండుగ సమీపిస్తుండడంతో అటవీ ప్రాంత సమీప గ్రామ ప్రజలకు పలు హెచ్చరికలు చేశారు. వణ్యప్రాణులను వేటాడడం వాటి మాంసాన్ని విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై అటవీ సంరక్షణ చట్ట ప్రకారం కేసు నమోదుచేసి రిమాండ్కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ఇలాంటి సమాచారం ఏదైనా తెలిస్తే ప్రజలు తమకు సమాచారం అందించాలని కోరారు.
సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. సమాచారం అందించిన వ్యక్తులకు అటవీ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయబడతాయన్నారు. వన్యప్రాణులను వేటాడటం, వ్యవసాయ భూముల దగ్గర లేదా అడవిలో ఉచ్చులు వేయడం, వేటాడిన జంతువుల మాంసాన్ని తరలించడం, కొనుగోలు చేయడం, అమ్మడం వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం నేరం. అలాంటి నేరాలకు గరిష్టంగా 7 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందన్నారు.
అలాగే ఎవరైనా అనుమతి లేకుండా అడవిలోకి ప్రవేశించడం, అక్రమంగా వెదుర్లు, కలపను నరకడం, తరలించడం, జంతువులకు హాని కలిగించే పనులకు పాల్పడితే, వారు నేరస్తులుగా పరిగణించబడి అటవీ చట్టాల ప్రకారం శిక్షించబడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిల్ 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం**

**శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సెర్చ్ఆపరేషన్ నిర్వహణ**

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించేందుకు జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సూచనలతో నందికొట్కూరు టౌన్ షికారి పేట నందు, వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మోత్కూరు గ్రామం నందు నేటి తెల్లవారుజామున సంబంధిత అధికారులు వారి సిబ్బంది సహాయంతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటర్ సైకిల్స్, 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకోవడంతోపాటు ఒకరిపై కేసు నమోదు చేయడం జరిగింది. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్ల ఇల్లులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ



చేశారు. అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి,



అనుమానితుల గురించి ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు."నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# అన్నప్రసాదా వితరణకు విరాళం



**మహానంది, సెప్టెంబర్29, (రిపబ్లిక్ న్యూస్ ):** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి 51వెయ్యి1 రూపాయ విరాళం వచ్చినట్లు దేవస్థానం సూపర్డెంట్ నీలకంటేశ్వర రాజు తెలిపారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన అజయ్ కుమార్ భక్తితో నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేయడం జరిగిందన్నారు. భక్తుడికి దేవస్థానం వేదపండితుల ఆశీర్వచనం మధ్య స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదానం ఇంచార్జి రామ శివ, తది తరులున్నారు.

# పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించేందుకే

# ఉచిత వైద్య శిబిరాలు- పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి

**విజయవంతంగా 60వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..**

**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 60వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నా సొంతగిరి ప్రజలకు మంచి వైద్యం అందించేందుకే ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం తన 10 ఎకరాల పొలాన్ని పేద ప్రజల కోసం కేటాయించి పెద్దిరెడ్డి ట్రస్ట్ తరఫున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.



తన లక్ష్యమని చెప్పారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని అన్నారు. 60వ మెగా వైద్య



శిబిరంలో 1300 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

# పోలీసుల అదుపులో డ్రోన్ నిందితుడు







**శ్రీశైలం సెప్టెంబర్ 29( రిపబ్లిక్ న్యూస్) :**శ్రీశైలంలో డ్రోన్ ఎగరేస్తున్న ఇద్దరి వ్యక్తుల్ని అదుపులోకి పోలీసులు తీసుకున్నారుశివాజీ స్ఫూర్తి కేంద్రం నుండి డ్రోన్ ఎగరేస్తూ శ్రీశైలం ఆలయాన్ని చిత్రీకరించిన నెల్లూరు జిల్లాకు బుచ్చిరెడ్డి పాలెంకు చెందిన వ్యక్తి గా సమాచారంపక్క సమాచారంతో డ్రోన్ ఎగరేసిన వ్యక్తిని పట్టుకొని పోలీసులకు దేవస్థానం సిఎస్ఓ శ్రీనివాసరావు అప్పగించారుడ్రోన్ తో చిత్రీకరించిన డేటా డిలీట్ చేయించి వారిని శ్రీశైలం పోలీసులు విచారిస్తున్నారు అవగాహన లోపం వల్ల చిత్రీకరించినట్లు వ్యక్తుల వెల్లడి, ఏది ఏమైనా టెంపుల్ ఆవరణంలో డ్రోన్ ఎగరవేయడం తప్పు అని పూర్తిగా సిఐ ప్రసాదరావు విచారిస్తున్నామని తెలిపారు

# గుర్రాలు తగిలి ఇద్దరికి గాయాలు



**మహానంది, సెప్టెంబర్29, (రిపబ్లిక్ న్యూస్):** వాహన దారులపై దూసుకెళ్లిన గుర్రాలతో ఇద్దరు గాయపడిన సంఘటన మహానంది మండలంలో చోటు చేసుకుంది.బుక్కాపురం గ్రామానికి చెందిన ప్రహల్లాదుడు,తమడపల్లి గ్రామానికి చెందిన మహేష్ లు ఏజెన్సీ వర్కర్ లుగా మహానంది పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహిస్తున్నారు.గత మూడు రోజుల క్రితం విధులు ముగించుకుని మోటార్ సైకిల్ పై వస్తున్న మహేష్ ను పెద్ద నంది వద్ద గుర్రం అడ్డుగా వచ్చి తగలడంతో గాయాలకు గురయ్యారు. అదేసమయంలో తెలుగు గంగ ప్రధాన కాలువ సమీపంలో మోటార్ సైకిల్ పై వస్తున్న ప్రహల్లాదుడిని గుర్రం తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెనుక వస్తున్న దేవస్థానం సిబ్బంది గుర్తించి చికిత్స నిమిత్తం నంద్యాల లోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తుంది.అడవిలో లభించే వెదురు,పట్టుడు కర్రలు, తదితర వాటిని తరలించేందుకు గుర్రాలను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే పని అయిన తరువాత గుర్రాల ను విచ్చల విడిగా వదిలి వేయడంతో రోడ్డు పై వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో గుర్రం తగలడంతో గోపవరం గ్రామానికి చెందిన ఒకరు అక్కడికక్కడే మృతిచెందిన విషయం తెలిసిందే. అంతేకాకుండా చాలా మంది గుర్రాల దెబ్బకు గాయాల పాలైనారు. రోడ్ల పై గుర్రాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులతో పాటు, వాహన దారులు కోరుతున్నారు.

# ఈ నెల 29న ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

## సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 29న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో **meekosam.ap.gov.in** ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# ఘనంగా శ్రీ గుర్రం జాషువా జయంతి వేడుకలు



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 28, (రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు పట్టణము హెచ్ బి ఎస్ కాలనీ నందు గల బిజెపి నియొజకవర్గ కార్యలయంలో శ్రీ గుర్రం ఝూస్వా గారి జయంతి ఉత్సవాలు సందర్భంగా ముఖ్య అతిథులుగా హజరైన కర్నూలు బిజెపి ఉపాధ్యక్షులు మరియు ఆలూరు నియొజకవర్గ ఇంచార్జి శ్రీ వెంకట రమణ . అలాగె గుర్రం ఝూషువా గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ముందుగా నందవరం బిజెపి అద్యక్షులు రాజశెఖర్ స్వామీ మాట్లడుచూ గుర్రం ఝూషువా మహొన్నతమైన కవి అని కోనియాడారు తరువాత గురురాజ్ దేశాయ్ మాట్లాడుచు గుర్రం ఝూషువా తన బాల్యంలో ఎంతో కష్టాలు అనుభవించి ఒక గొప్ప సంకల్పంతో ఆదునిక కవిగా ఎదిగారని ఆలాగే పద్మవిభూషణ్ అవార్డు కూడ భారత దేశ ప్రభుత్వం అయనకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అనంతరం వెంకటరాముడు ప్రసంగిస్తూ గుర్రం ఝూషువా గారి పూర్తి జీవిత చరిత్రను చాలా చక్కగా చెప్పారు. సినియర్ నాయకులు శ్రీ లలిత్ జైన్ జిల్ల కార్యదర్శి శ్రీ దయాసాగర్ మరియు మాజీ జిల్ల ఉపాధ్యక్షులు శ్రీ బి ఎల్ నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జగ్గపురం ఈరణ్ణ , ఎమ్మిగనూరు టౌన్ అద్యక్షులు జట్టప్ప, మాజీ సర్పంచ్ రామన్న గౌడు, కౌన్సిలర్ శిల్పి భాస్కర్19 వ వార్డు ఇన్చార్జ్ రామ్ చరణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి చేనేత గోపాల్ 29వ వార్డు ఇన్చార్జ్ ఆచారి 32 వార్డు ఇన్చార్జ్ బజారి 17వ వార్డ్ ఇంచార్జ్ మరియు రమేష్, బిజెపి నాయకులు కె శివ, నాగలదిన్నె బిజెపి నాయకులు భీమేష్, కమ్మరి శ్రీనివాసులు, చాకలి హనుమన్న, తలమారి నాగరాజు, సొషల్ మీడియ దండు వీరేష్, పాల్గోన్నారు.

# రౌడీషీటర్లకు, నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# బందోబస్తు విధులు నిర్వహిస్తూనే

## ఉమెన్ మిస్సింగ్ కేసును చేదించిన ఆత్మకూరు పోలీసులు

**అభినందించిన జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఆత్మకూరు సబ్ డివిజన్ లోని ఆత్మకూరు పోలీస్ టౌన్ స్టేషన్ పరిధిలో కొట్టాల చెరువు గ్రామం నందు శాంతి భాయ్ అను ఆమె కనిపించడం లేదని ఆమె మొదటి భర్త కొడుకు కాశీ విశ్వేశ్వర నాయక్ 16.5.2023 న ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు వివిధ రకాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ సదరు మిస్సింగ్ పర్సన్ గురించి ఇప్పటివరకు వెతికిన ఎక్కడ కనిపించలేదు. ప్రస్తుతం ఆత్మకూర్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి తిరుమల బ్రహ్మోత్సవాల బందోబస్తులో ఉండగా 2023లో మిస్సింగ్ కేసులో నమోదు చేయబడిన శాంతి భాయ్ ని తిరుమలలో ఆమెను గుర్తించి ఆమె భర్తను పిలిపించి డబ్ల్యూ.పి.సి 4003 స్వర్ణ సహాయంతో స్టేట్మెంట్ రికార్డు చేయించి తిరుమల నందు తహసిల్దార్ లేనందున ఆమె భర్త మూర్తి కి అప్పగించడమైనది. ఈ సందర్భంగా బందోబస్తు విధులు నిర్వహిస్తూనే 2023 సంవత్సరంలో ఉమెన్ మిస్సింగ్ కేసులో నమోదు (సుమారు రెండు సంవత్సరాల నాలుగు నెలలు) కాబడిన వ్యక్తిని గుర్తించి వారి భర్తకు అప్పగించినందుకు నంద్యాల జిల్లా ఎస్పీ ఆత్మకూరు పోలీసులను అభినందించడం జరిగింది.

# ఆసియా కప్ విజేత టీమిండియాకు విషెస్ తెలిపిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

ఆసియా కప్ ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించి కప్ కైవసం చేసుకున్న భారత క్రికెట్ జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ చారిత్రక విజయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.
టీమిండియా ఆటగాళ్లు ప్రదర్శించిన పోరాట పటిమ, జట్టు స్ఫూర్తి అమోఘమని చంద్రబాబు కొనియాడారు. "ఆసియా కప్ గెలిచిన టీమిండియాకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ పట్టుదల, జట్టుగా మీరు కనబరిచిన స్ఫూర్తి దేశం గర్వపడేలా చేశాయి" అని ఆయన అన్నారు.ఈ విజయం భారత క్రికెట్‌లో ఒక చారిత్రక ఘట్టమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఆటగాళ్ల కృషి, అంకితభావం వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని ఆయన ప్రశంసించారు. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై సాధించిన ఈ గెలుపు దేశవ్యాప్తంగా క్రీడాభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.ఆసియా కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత క్రికెట్ జట్టు సాధించిన అద్భుత విజయంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా తెలుగు క్రికెటర్ తిలక్ వర్మను హీరోగా అభివర్ణిస్తూ ఆయన అభినందనలు తెలిపారు. ఓటమి అంచున నిలిచిన మ్యాచ్‌ను భారత్ గెలుచుకోవడంపై ఆయన సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు.ఈ ఉత్కంఠభరిత విజయం అనంతరం లోకేశ్ స్పందిస్తూ, "ఓటమి కోరల నుంచి టీమిండియా విజయాన్ని లాగేసుకుంది. ఇది చిరస్మరణీయం" అని పేర్కొన్నారు. కీలక సమయంలో అద్భుతంగా ఆడి జట్టుకు విజయాన్ని అందించిన తిలక్ వర్మను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "తిలక్ వర్మ, నువ్వొక హీరో. చిరకాల ప్రత్యర్థిపై చిరస్మరణీయ విజయాన్ని అందించావు" అని లోకేశ్ కితాబిచ్చారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# తోబుట్టువులుగా మహిళలు.. :ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

## దగ్గుపాటి శ్రీలక్ష్మి చేతుల మీదుగా చీరల పంపిణీ -ఆర్పీలకు పీఎం సూర్య ఘర్ పై అవగాహన కార్యక్రమం

## ప్రతి ఇంట్లో సోలార్ పవర్ ఉండాలి.. అదే పీం, సీఎం లక్ష్యం -3 వేల మంది ఎంటర్ ప్రెన్యూర్లు రావాలన్న ఎమ్మెల్యే





**అనంతపురం ( సంక్షేమం ): సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** మహిళా సంఘాలను నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్పీలకు, తోబుట్టువులుగా భావిస్తూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు దసరా కానుకగా చీరలు పంపిణీ చేశారు. ఆదివారం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, అర్బన్ నియోజకవర్గంలోని ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకంకి సంబంధించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సోలార్ పవర్ ఉండాలన్నదే... ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ పథకం కింద ఇంటిపై సోలార్ యూనిట్లు ఏర్పాట్లకు పెద్ద ఎత్తున సబ్సిడీ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. వెయ్యి నుంచి 3 వేల కిలో వాట్ల సామర్థ్యం ఉన్న వాటిని ఏర్పాటు చేసుకునే వీలుంటుందన్నారు. ఇది గృహ వియోగదారులు ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే దాదాపు 15 ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చన్నారు. 3 కిలో వాట్ల సామర్థ్యం ఉన్నది తీసుకుంటే.. ప్రభుత్వానికి విద్యుత్ అమ్మవచ్చన్నారు. ఈ పథకంపై ఆర్పీలు మహిళా సంఘాల ద్వారా దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. డ్వాక్రా మహిళల గురించి అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. ఆర్పీలు, మెప్మా పనితీరు పై ఆయన హర్షం వ్యక్తం చేశారన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని.. లక్షమంది మహిళా ఎంటర్ ప్రెన్యూర్లు రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 3 వేల మందికి తగ్గకుండా ఎంటర్ ప్రెన్యూర్లు రావాలని.. ఇందుకు అవసరమైన సహకారం తమ వైపు నుంచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆర్పీలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి దసరా కానుకగా మహిళలకు పసుపు, కుంకుమను అందజేసి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్పీలు ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు భవాని, కాటమయ్య, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మి ప్రసాద్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ రాజారావు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో సుప్రసిద్ధ దేవాలయం శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఈరోజు శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా అమ్మవారి మహాశక్తి శ్రీ మహాచండీ దేవి రూపంలో దర్శనమిస్తున్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు భోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గుండె రావు పాటిల్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లప్ప, ఆలయ ఏవో శివరుద్రప్ప తదితర ముఖ్య నాయకులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

# వాగులో కొట్టుకు వచ్చిన మృతదేహం, గుర్తు పట్టని స్థితిలో

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట మండలం నాగ్ దర్ శివారులోని పాత బ్రిడ్జి వద్ద వాగులో ఆదివారం ఒక మృతదేహం కొట్టుకు వచ్చింది. భారీ వర్షాల కారణంగా చెత్తలో చిక్కుకున్న మృతదేహం గురించి సమాచారం అందిన వెంటనే కల్హేర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహం ఎవరిదో గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వయసు అందజా 30 %శీ 40 ఎముతీం% మధ్యలో ఉంటుంది,4 %శీ% 5 రోజుల క్రితం వాటర్ లో పడినట్టు ఉంది, ఎక్కడి నుంచో కొట్టుకొని వచ్చి బ్రిడ్జి కింద కట్టెలకు తట్టుకున్నది,కుళ్లిపోయిన స్థితిలో ఉన్నది,ఫేస్ కనపడకుండా ఉబ్బి ఉంది, బట్టలు లేకుండా కుళ్లిపోయిన స్తితి లో ఉంది,ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదు అయి ఉంటే లేదా ఎవరైన గుర్తు పడితే కింది నంబర్స్ కి కాంటాక్ట్ చేయగలరు. కల్హేర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి %Kalher-8712656761
CIP Kangti-8712656734 Kalher PS - 8712661858

# బతుకమ్మ పండగ పూట త్రాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

## కడ్పల్ గ్రామస్తులు ఆవేదన


**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖే నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామంలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాక మరియు గ్రామంలోని త్రాగునీరు బోరు మోటర్లు కాలిపోయి రిపేర్లు వచ్చినఎవరు, పట్టించుకోకపోవడంతో బతుకమ్మ పండుగ రోజు కూడా ఆడపడుచులు దూరం నుంచి నీరు తీసుకువచ్చి నిత్య అవసరాల కోసం వాడుకుని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు..



వారు పంచాయతీ సెక్రటరీని నిలదీయగా నా చేతిలో ఏం లేదు నేనే ఇప్పటికె అనేక డబ్బులు పెట్టి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని వారు తెలిపారు..
ఆక్రయించిన యువకులు గ్రామస్తులు స్టార్టర్ డబ్బాలను తీసుకువచ్చి గ్రామపంచాయతీ వద్ద నిరసన వ్యక్తం చేశారు..ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రజలకు తాగునీరు ఇవ్వడంలో విఫలమైందని ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఎంపీ మరియు ఎమ్మెల్యే గారు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిచో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెబుతామని తెలిపారు..

# అందోల్ నియోజకవర్గం ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన టిఆర్ఎస్ నాయకులు రాజయ్య

**సెప్టెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్) ఆందోల్**



ఆందోల్ నియోజకవర్గం లో ఉన్న ప్రజలు అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరిస్తూ గ్రామాలలో చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అక్క చెల్లెలు రంగురంగుల బతుకమ్మలతో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో అందర్నీ ఉత్సాహపరిచే విధంగా అమ్మలక్కలంతా కలిసి పాత రోజులు గుర్తు చేసుకుంటూ పాటల రూపంలో ఆనందాన్ని పులకరింపజేస్తూ ప్రజలను సంతోషపరిచే విధంగా బతకమ్మ పండగ సంబరాలను చాలా విజయవంతంగా నిర్వహించుకోవాలని రాజయ్య గారు తెలపడం జరిగింది

# కుప్పం నియోజకవర్గం దివ్యాంగుల సంక్షేమ సంఘం సమావేశం

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్**
ఈ రోజు 28-09-2025 మేహం రాజావారి పార్కునందు జరిగింది. సమావేశంతో కుప్పం నియోజకవర్గం పరిధి దియంగులు పాల్గొన్నారు. సమావేశంలో దివ్యాంగుల సమస్తులు బారించారు. చర్చించిన విషయాలు ఏమనగా “ కుప్పం నియోజన వర్గం పరిధిలో దివ్యాంగులకు కార్యాల యం ఏర్పాటు.అ దిలాగులకు కమలినిటి బిల్డింగ్ నిర్మించాలి.3) ఉలాగులకు ప్రభుత్వం కుప్పం మునపాలిటి, రామకుప్పం, శాంతీపురం, గుడుపల్లె




మండల హింద్రా%జవఅ% కాలని ఇండ్లు నిళంచాలి..4) అరుంగా మూడు చక్రాల వాహనములు మంజూరు చేయనఉత్తగ అవకాశాలు ఏలిఎంచాలి-కుప్పం దివాకారులు నా యకులు నారా



మహసులు . రామచంద్రము, కలాఫ్, కుమారి, పూర్తిస, సరస్వతమ లేకశవ, మురళి పాల్గొన్నారు .

# అందోల్ నియోజకవర్గం ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరన్


**సెప్టెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్) ఆందోల్**



ఆందోల్ నియోజకవర్గం లో ఉన్న ప్రజలు అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరిస్తూ గ్రామాలలో చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అక్క చెల్లెలు రంగురంగుల బతుకమ్మలతో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో అందర్నీ ఉత్సాహపరిచే విధంగా అమ్మలక్కలంతా కలిసి పాత రోజులు గుర్తు చేసుకుంటూ పాటల రూపంలో ఆనందాన్ని పులకరింపజేస్తూ ప్రజలను సంతోషపరిచే విధంగా బతకమ్మ పండగ సంబరాలను చాలా విజయవంతంగా నిర్వహించుకోవాలని రాజయ్య గారు తెలపడం జరిగింది

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బతుకమ్మదసరా శుభాకాంక్షలు తెలంగాణ జడ్పిటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదిరాబాద్ రమేష్

**సెప్టెంబర్ 28( రిపబ్లిక్ న్యూస్) ఆందోల్**




ఆందోల్ నియోజకవర్గం లో ఉన్న ప్రజలు అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరిస్తూ గ్రామాలలో చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అక్క చెల్లెలు రంగురంగుల బతుకమ్మలతో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో అందర్నీ ఉత్సాహపరిచే విధంగా అమ్మలక్కలంతా కలిసి పాత రోజులు గుర్తు చేసుకుంటూ పాటల రూపంలో ఆనందాన్ని పులకరింపజేస్తూ ప్రజలను సంతోషపరిచే విధంగా బతకమ్మ పండగ సంబరాలను చాలా విజయవంతంగా నిర్వహించుకోవాలని ఖాదీ రాబాద్ రమేష్ తెలపడం జరిగింది

# నమో దేవి వరదాయననీ ... జననీ దేవి కాత్యాయనీ







**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు ఏడవ రోజు శ్రీ మహా చండిదేవి రూపంలో దర్శనమిచ్చారు. మండపంలోని అమ్మవారిని విశేషంగా అలంకరించారు.
శరన్నవరాత్రుల శోభతో ఆలయాలు కిటకిటలాడు తున్నాయి. శ్రీ మహా చండిదేవిగా కొలువై ఉన్న దేవతమూర్తులను భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ఆధ్యాత్మిక తన్మయత్నం పొందారు. విశేష పూజలతో ఆలయాలు సందడిగా మారాయి. ఆదివారం ముఖ్య అతిథిగా తాడిపత్రి మున్సిపాలిటీ చైర్మన్, మాజీ ఎంమ్మెల్యే జేసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా ప్రజలు అమ్మవారి కృపతో ఈ సంవత్సరం సకాలంలో పంటలు పండి రైతాంగం, వ్యాపారులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ నేతృత్వంలో పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఏడవ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్మన్ జే.సీ.ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఆశీర్వాదం పొంది అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు ఉత్సవాలు నిర్వహించడ అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని తెలుపుతూ రాష్ట్రంలోని ఏ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చేయని విధంగా వినూత్నంగా పాలకవర్గం, సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని తెలియజేశారు. అనంతరం బ్యాంక్ అంటే కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా తెలుగు వారి సంస్కృతిని పండుగలను భవిష్యత్ తరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్కృతిని కాపాడినవుతారన్నారు. గత ఎన్నికల్లో అర్బన్ బ్యాంక్ విజయం ఒక మంచి ఇన్స్పిరేషన్ అంటూ, జాతీయ బ్యాంకులు, కార్పొరేట్ బ్యాంకులు ఎన్ని ఉన్నా అర్బన్ బ్యాంకుకు సాటి రావని పేర్కొన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత ఉన్న చదువుకున్న వ్యక్తిని చైర్మన్ గా ఎన్నుకోవడం, విద్యావంతులైన అనుభవజ్ఞులైన,పాలకవర్గం వస్తే ఎలా ఉంటుందో అభివృద్ధి అనేది చేసి చూపించారని కితాబునిచ్చారు. వీరందరూ ప్రజలకు వీలైనంత ఇంకా ఎక్కువ సేవ చేయాలనీ తెలియజేశారు. 22 వేల కుటుంబాలకు లోనింగ్ చేయడం ఆషామాషీ కాదన్నారు. చెప్పులు కుట్టేవారినుంచి, తోపుడు బండ్ల మీద వ్యాపారం చేసే వారికీ, కూరగాయల, పండ్ల వ్యాపారులకు, చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికీ రుణాలు ఇచ్చి వడ్డీ వ్యాపారుల నుంచి రక్షిస్తున్నారని అభినందిచారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిఇఓ విజయభాస్కర్ ,బ్రాంచ్ మేనేజర్లు, వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డే సుబ్రహ్మణ్యం ,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సుంకర రమేష్ ,గోల్డ్ బాషా, పి.



కృష్ణకుమార్ ,వద్దే వేంకటాద్రి ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర.

**-ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**

**-వర్గీకరణ బిల్లు వెనక్కి తీసుకోకుంటే చంద్రబాబు పాలనకు ఇదే చివరి రోజులని హెచ్చరిక.**

**మదనపల్లి రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28**

ఆగస్టు 3న కుప్పం నుంచి మొదలైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆదివారం మదనపల్లికి చేరుకుంది. నిమ్మనపల్లె క్రాస్ వద్ద మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతర అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. చంద్రబాబు నాయుడు తొందర బాబు నాయుడుగా తయారయ్యాడని ఎద్దేవా చేశారు. బ్రిటిష్ వాళ్ళ మాదిరిగా విభజించు పాలించు అనే సూత్రాన్ని ముఖ్యమంత్రి పాటిస్తున్నారని ధ్వజమెత్తారు. శాసనసభలో, శాసనమండలిలో సామాజిక న్యాయం గురించి గొప్ప విప్లవకారుడు లాగా ముఖ్యమంత్రి ప్రసంగించారన్నారు. మాల మాదిగలను విభజించడం, పల్లెల్లో చిచ్చు పెట్టడం,సామాజిక న్యాయం అవుతుందా?? అని ప్రశ్నించారు. ఎప్పుడూ రోడ్లపైకి రాని దళితులు నేడు రోడ్లపైకి వచ్చారని, దళితులు కన్నీళ్ళతో, కష్టాలతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మాదిగ సామాజిక వర్గంపై చంద్రబాబు నాయుడుకి అంత ప్రేమ ఉంటే, మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి పదవి ఇస్తే మేమంతా సంతోషిస్తామన్నారు. పూల మాలలు వేసి సత్కరిస్తామన్నారు.

కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎస్సీలు ఉన్నారని, వారిలో 800 ఉప కులాలు ఉన్నాయని తెలిపారు. ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని 86 ఉప కులాలు ఎస్సీల్లో ఉన్నారని పేర్కొన్నారు.




కూటమి పాలనలో దళితులు సంతోషంగా లేరన్నారు. ఎస్సీలందరూ ఐక్యంగా ఉండాలని, ఐకమత్యంతో అధికారం దక్కుతుందన్నారు. అధికారం ఉంటే ఆర్థికంగా ఎదగొచ్చని తెలిపారు.

సుప్రీం కోర్ట్ ఇచ్చింది ఆర్డర్ కాదని, డైరెక్షన్ ఇచ్చిందని, దాన్ని అడ్డం వేసుకుని దళితులను విభజించడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్ర శాసనసభకు ఆ అధికారం లేదన్నారు. ఒక్క పార్లమెంటుకు మాత్రమే ఆ అధికారం ఉన్నదని. ఏపీ ప్రభుత్వం తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చెల్లదన్నారు.

తమిళనాడులో ముఖ్యమంత్రి స్టాలిన్, కేరళలో, బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరగలేదన్నారు. కేవలం ఏపీ, తెలంగాణలో మాత్రమే వర్గీకరణ జరిగిందన్నారు. ఏపీలో వందలో 90 మంది మాలలు ఉన్నారని, అలాగే తెలంగాణలో 100 మంది ఎస్సీలలో 90 మంది మాదిగలు ఉన్నారని తెలిపారు. ఒక్క నెలలోపు ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోకుంటే, చంద్రబాబు పాలనకు ఇదే చివరి రోజులు అవుతుందని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ లు మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు 15% నుంచి 20% పెంచాలన్నారు. క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దళిత సంఘాలు నాయకులు, విద్యార్థి, యువజన సంఘం, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు మహాచండీ అలంకారం

**చౌడేపల్లి సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్**



క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజున అమ్మవారిని మహా చండీగా అలంకరించారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారిని విశేష అభిషేకం అనంతరం మహా చండీ అలంకారంలో తీర్చిదిద్దారు అనంతరం యాగశాలలో ఉదయదారుల ఆధ్వర్యంలో వివిధ హోమాలు నిర్వహించారు. ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఉభయదారులకు ఆలయ ఈవో ఒక కమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమతో పాటు పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## మహా చండీ అవతారంలో వైష్ణవి దేవి

**చౌడేపల్లి సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్**



చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దసరా నవరాత్రుల్లో ఏడవ రోజున మహా చండి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి ఉదయమే పంచామృతాభిషేకం చేసి భక్తులకు మహా చండి అలంకారంలో అమ్మవారి దర్శన మహా చండి అలంకారంలోభాగ్యం కల్పించారు. హైదరాబాద్, పుంగనూరు, చౌడేపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఈరోజు ఉభయ దారులుగా హైదరాబాద్కు చెందిన ఫణి కుమార్ ధర్మపత్ని సంధ్య , పుంగనూరుకు చెందిన లాయర్ మల్లికార్జున రెడ్డి ధర్మపత్ని సత్య కుమారి, రామకృష్ణారెడ్డి ధర్మపత్ని రూప కుమారి, దామోదర్ సార్ ధర్మపత్ని నాగేశ్వరమ్మ, పుదిపట్లకు చెందిన ముని వెంకట్ రెడ్డి ధర్మపత్ని నాగమ్మ గా వ్యవహరించారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన పెద్దిరెడ్డి దంపతులు





**చౌడేపల్లి సెప్టెంబరు 28 రిపబ్లిక్ న్యూస్**

శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా అమ్మవారిని ఆదివారం మహా చండీ అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన సతీమణి స్వర్ణలతమ్మలు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈఓ ఏకాంబరం పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం యాగశాలలో జరుగుతున్న హోమాల నందు భాగస్వాములు చేసి పూర్ణాహుతి గావించారు. అనంతరం ఘనంగా సన్మానించి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ దసరా మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్నామని అదేవిధంగా లోకం సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని గంగమ్మ ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప ,నాయకులు శ్రీనాథ రెడ్డి ,అనిషారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి , జడ్పీటీసీ దామోదర్ రాజు,బోయకొండ మాజీ చైర్మన్ లు మిద్దింటి శంకర్ నారాయణ,నాగరాజు రెడ్డి, కొండవీటి నాగభూషణం,రాష్ట్ర వైకాపా యువజన విభాగ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, మాజీ ఎంపీపీలు కూరపర్తి అంజిబాబు ,రుక్మిణమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ , ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ ,చౌడేపల్లి, పుంగనూరు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కట్ట మైసమ్మ దర్శనం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ మండలంలోని అబ్బేందా పీర్ల తండాలో శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా ఐఆర్ఎస్ సుధాకర్ నాయక్ నిర్వహించిన కట్ట మైసమ్మ పూజ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ఆదివారం పాల్గొన్నారు. ఆయనతో పాటు పీసీసీ సభ్యులు శంకరయస్వామి, నారాయణాఖేడ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్ తదితరులు కూడా హాజరయ్యారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కు ఐఆర్ఎస్ సుధాకర్ నాయక్ శాలువాతో సన్మానించారు.

## కల్హేర్ మండలంలో మొత్తం 15 గ్రామ పంచాయతీలు.. 134 వార్డులు :ఎంపీడీవో రమేష్ బాబు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం

కల్హేర్ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో రమేష్ బాబు అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని వార్డుల మహిళ రిజర్వేషన్లలను రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 134 వార్డులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా లో ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రకటిస్తున్నందున రేపటి ప్రజావాణిని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఆమె సూచించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి స్వగృహంలో ఈరోజు మనూర్ మండల%శీ%కు సంబంధించిన %జవీ=ఖీ% చెక్కులు

1.మంగలి నర్సిములు %o/శీ% నాగన్న 32000.
2.పోచారం నాగశెట్టి %o/శీ% మనిగప్ప 60000.
3.శేరి కాషామ్మ గారి కళ్యాణ లక్ష్మి చెక్కు.
4.తమ్మాలి లక్ష్మి 23000

లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సోదరుడు లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి.అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ

?? ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు

?? గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరలే కాకుండా ఏకంగా 8 సంవత్సరాల చెక్కును శంకరంపేట్ మండలానికి చెందిన ఇసుకపాయల్ తండా లో ఒక పేద మహిళ కుటుంబం వారి యొక్క కుమార్తె వివాహం చేస్తే కళ్యాణ లక్ష్మి చెక్కు వచ్చిన ఇవ్వకుండా ఏకంగా చెక్కును చింపేసిన ఘనత %దీ=హా% పార్టీ మాజీ ఎమ్మెల్యే గారికి దక్కిందని వారు అన్నారు ఇంకా అలాంటి చెక్కులు ఉన్నాయని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని అన్నారు







??మా ప్రజా ప్రభుత్వం కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ తెలిపారు

?? రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు

??పేదలకు కడుపునిండా అన్నం పెరట్టాలన్న ఉద్దేశతో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూన్నామని అలాగే 10 సంవత్సర కాలం నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నిజం చేసి తన రేషన్ కార్డులను అందిస్తున్నామని అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల పేదలకు అందిస్తున్నాం అని చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల%శీ%కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్దలు పాల్గొన్నారు.



